



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

ఐదేళ్లలో అభివృద్ధిలో కంటే డ్రగ్స్‌లో ఏపీ ప్రాచుర్యం పొందింది. దేశంలో ఎక్కడ గంజాయి దొరికిన దాని మూలాలు ఏపీలో బయటపడటం బాధాకరమన్నారు. గంజాయితో కాకినాడ పోలీసులు పట్టుబడటం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఘటనపై వైసీపీ ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. గంజాయి రవాణా వెనుక సూత్రధారి ఎవరో తేల్చాలి.

- నారా చంద్రబాబునాయుడు

ప్రజలను రెచ్చగొట్టి గెలిచే వారికి

**గుణపాఠం తప్పదు**

- వెంకయ్యనాయుడు

పద్మ పురస్కార గ్రహీతలకు తెలంగాణ ప్రభుత్వ సన్మానం

4

**గిరిజనులకు డోలీ కష్టాలు తీరేదెన్నడు?**

- ఎం.ధారునాయక్

5



# చంద్రబాబు, పవన్ సుదీర్ఘ భేటీ

**సీట్ల సర్దుబాటు, ఉమ్మడి మేనిఫెస్టో, ఉమ్మడి సభలపై చర్చ**

**ఈనెల 8న మరోసారి భేటీకి నిర్ణయం**

అమరావతి, చైతన్యరథం: రామన్న ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలనే నిర్ణయంలో భాగంగా వివిధ అంశాలపై టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మధ్య ఆదివారం నాడు సుదీర్ఘంగా చర్చలు సాగాయి. వీరిద్దరూ రెండు దఫాలుగా భేటి అయ్యారు. ఎవరెన్ని స్థానాల్లో పోటీ చేయాలి, ఏఏ స్థానాల్లో పోటీ చేయాలనే అంశాలతోపాటు ఉమ్మడిమేనిఫెస్టో,ఉమ్మడి సభలపైన చర్చలు జరిపారు.

- మిగతా 5లో...

22 కౌంట్‌డౌన్ కామెంట్రీ



ఉండవల్లిలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ పొత్తు వ్యవహారాలపై సుదీర్ఘ భేటీ సాగించారు. కలిసి ఎన్నికలకు వెళ్లే విషయంలో ఇరువురూ స్పష్టమైన అవగాహనకు వచ్చినట్టు తెలుస్తుంది.

చంద్రసేన జనసేన  
అడుగులోన అడుగు!  
బాబు-పవను తుపానులో  
జగను చిగురుటాకు!!

పొత్తు పొసగలేదంటూ  
సాక్షిలోన కూతలు..  
పొద్దుపొడిచె రాష్ట్రానికి  
తొలగిపోవు వెతలు!!

సర్దుకోక తప్పదులె  
వైసీపీ మూటముల్లె..  
కాలం ప్రతికూలిస్తే  
బతుకంతా జైలుపాలె!

గిమ్మిక్కులు, జిమ్మిక్కులు  
వైసీపీ... హామీలె..!  
గద్దెమీద జగ-నాశలు..  
గాలికెగురు మబ్బులే!!

-మహాదేవ

ఆ అధికారులను

## ఎన్నికల విధుల నుండి తప్పించండి

**ఎన్నికల సంఘానికి అచ్చెన్నాయుడు లేఖలు**

మళ్లీ అధికారం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరిన్ని అక్రమాలకు తెగబడుతోంది. వచ్చే ఎన్నికల్లో వైకాపాకు లబ్ధి చేకూరేలా అధికారుల బదిలీలు జరుగుతున్నాయి. 42 మంది డీఎస్పీల బదిలీలపై విచారణ జరపాలని ఎన్నికల సంఘానికి రాసిన లేఖలో కోరాను. 10మంది పేర్లు, వారిపై ఉన్న అభియోగాలను సీఈసీ దృష్టికి తీసుకెళ్లాను. ఎమ్మెల్యే భూమన కరుణాకరుణాకర్‌రెడ్డిని తిరుపతి కలెక్టర్ లక్ష్మీశ కలవడంపైనా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాను. లక్ష్మీశను అక్కడినుంచి బదిలీ చేసి -ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలి.



2

# ప్రజాకోర్టుకు జగన్

- ఎన్నికల హామీల మోసాలపై తెదేపా ఛార్జిషీట్
- 99 శాతం హామీల అమలు వట్టి బూటకం
- టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆగ్రహం
- చరిత్రలో ఫెయిల్యూర్ సీఎంగా నిలిచిపోతాడని వ్యాఖ్య

“అబద్ధాలు, అసత్యాలతో ప్రజలను వంచిస్తున్న జగన్‌కు ప్రజాకోర్టులో శిక్ష ఖాయం. చరిత్రలో అతి పెద్ద ఫెయిల్యూర్ సీఎంగా జగన్ నిలిచిపోతాడు. ఎన్నికల ముందు ఊరూరా తిరిగి అడ్డగోలు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన జగన్, నేడు ప్రజలను నిట్టనిలువునా ముంచేశాడు. జగన్‌రెడ్డి హామీల మోసాలను ప్రజాకోర్టులో ఛార్జిషీట్ తెస్తున్నా. మేనిఫెస్టో, పాదయాత్రలో మొత్తం 730 హామీలిచ్చిన జగన్.. 21 హామీలు కూడా అమలు చేయకపోవడం - రాష్ట్రాన్ని నిలువునా మోసం చేయడమే. ప్రజాకోర్టులో అతనికి శిక్ష తప్పదు.

- చంద్రబాబునాయుడు



టీడీఎల్పీ సమావేశంలో ప్రజాకోర్టు.. జగన్ నెరవేర్చని హామీలపై టీడీఎల్పీ ఛార్జిషీట్‌ను విడుదల చేస్తున్న చంద్రబాబునాయుడు

అమరావతి: అబద్ధాలు, అసత్యాలతో ప్రజలను వంచిస్తున్న జగన్‌కు ప్రజాకోర్టులో శిక్ష ఖాయమని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. చరిత్రలో అతి పెద్ద ఫెయిల్యూర్ సీఎంగా జగన్ నిలిచి పోతాడని వ్యాఖ్యానించారు. ఎన్నికల ముందు ఊరూరా తిరిగి అడ్డగోలు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన జగన్, నేడు ప్రజలను నిట్టనిలువునా ముంచేశాడని దుయ్యబట్టారు. ఉండవల్లిలోని నివాసంలో చంద్రబాబు అధ్యక్షతన ఆదివారం టీడీఎల్పీ సమావేశం జరిగింది. సమావేశంలో ప్రధానంగా అసెంబ్లీ బడ్జెట్ సెషన్స్‌లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. మొత్తం పది అంశాలపై చర్చకు పట్టుబట్టాలని తెలుగుదేశం నిర్ణయానికి వచ్చింది. సమావేశంలో సీఎం జగన్‌రెడ్డి ఎన్నికల హామీల మోసాలను ఎండగడుతూ... 'ప్రజాకోర్టు - జగన్ నెరవేర్చని హామీలపై టీడీఎల్పీ ఛార్జిషీట్' పేరిట సంకలనాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... మేనిఫెస్టో, పాదయాత్రలో మొత్తం 730 హామీలిచ్చిన జగన్.. 21 హామీలు కూడా అమలు చేయలేదన్నారు. కొత్త అబద్ధాలతో ఎన్నికల ప్రచార సభలు నిర్వహిస్తూ.. వేదికలపై 99శాతం అమలు చేశానంటూ ప్రజల్ని వంచిస్తున్నాడన్నారు. మోస పూరిత మాటలతో ప్రజలను మోసం చేస్తున్న జగన్‌కు మరో రెండు నెలల్లో ప్రజాకోర్టులో శిక్ష తప్పదని చంద్రబాబు హెచ్చరించారు. “విద్యుత్ ఛార్జీలు పెంచనని హామీ ఇచ్చిన జగన్.. మాట మార్చి మడమ తిప్పి రాష్ట్రంపై రూ.64 వేల కోట్ల భారం మోపాడన్నారు. మద్య నిషేధం హామీని అటకెక్కించి మద్యం అమ్మకాలపై ఆదాయాన్ని తాకట్టు పెట్టి రూ.25 వేల కోట్లు అప్పులు తెచ్చిన జగన్‌ను ప్రజలు క్షమించరన్నారు.

- మిగతా 2లో...

**అస్సలు అమలుకాని జగన్ హామీలు..**

- మద్యం నిషేధం చేశాకే ఓట్లడుగుతా..
- జలయజ్ఞంతో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి
- అన్ని నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 50 శాతయ రిజర్వేషన్లు
- బీసీ కార్పొరేషన్లకు నిధుల కేటాయింపు
- ప్రమాదాల్లో మరణించిన వారికి 5లక్షల భీమా సౌకర్యం
- వేటకు వెళ్లిన మత్స్యకారులు మరణిస్తే 10 లక్షల భీమా
- ఆర్యవైశ్య సత్రాలను నడిపే హక్కు వారికే..
- న్యాయవాదుల సంక్షేమ ఫండ్ కోసం 100 కోట్లు
- అర్చకులకు స్థలాలు కేటాయించి ఇళ్లు కట్టిస్తా

# ఏ మొహంతో 'సిద్ధం' జగన్‌రెడ్డి?



- ప్రతిపక్ష నాయకునిగా జగన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ గాలికి
- అధికార వైసీపీ కూకటివేళ్లతో పెకిలించ బడటం తథ్యం

4

చైతన్యరథం

# ఆ అధికారులను ఎన్నికల విధుల నుండి తప్పించండి

- అభ్యంతరకరంగా తిరుపతి కలెక్టర్ లక్ష్మీషా ప్రవర్తన
- ఎన్నికల కోసమే ప్రకాశం జిల్లా ఎస్పీగా పరమేశ్వర్‌రెడ్డి బదిలీ
- బలమైన టీడీపీ స్థానాల్లో ఎస్‌డిపివోలుగా సిఎం స్వంత అధికారులు
- ఎన్నికల సంఘానికి కె.అచ్చెన్నాయుడు లేఖలు

అమరావతి, హైదరాబాద్: రాష్ట్రంలోని కొందరు అధికారులు అధికార పార్టీ వైసీపీ కార్యకర్తల్లా పని చేస్తున్నారని, వీరిని ఉపయోగించుకొని వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియలో అధికార దుర్వినియోగం చేస్తోందని టీడీపీ రాష్ట్రఅధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు లేఖలు రాశారు. గతంలో తమ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌తో కూడా కలిసి రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియలో జరుగుతున్న అక్రమాల గురించి కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకొచ్చిన విషయాన్ని ఆ లేఖల్లో ప్రస్తావించారు. ప్రధానంగా మూడు అంశాలకు సంబంధించి అచ్చెన్నాయుడు శనివారం నాడు కేంద్ర ఎన్నికల సంఘానికి మూడు లేఖలు రాశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం అధికారులను అడ్డం పెట్టుకొని ఎన్నికల ప్రక్రియను ఎలా అపహాస్యం చేసిందో వివరిస్తూ తాజాగా జరుగుతున్న పరిణా మాలను ఈ లేఖల్లో వివరించారు.

### తిరుపతి జిల్లా కలెక్టర్‌ను విధుల నుంచి తప్పించాలి

తిరుపతి జిల్లా కలెక్టర్ పదవీ బాధ్యతలు చేపట్టిన లక్ష్మీషా ప్రొటోకాల్ రూల్స్‌ను అతిక్రమించి, సంప్రదాయాలను పక్కన పెట్టి స్థానిక ఎమ్మెల్యే, టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఇంటికి వెళ్లి కలిశారని, ఆయన్ను శాలువ, పుష్పగుచ్ఛంతో సత్క రించారని, ఇది పూర్తిగా అధికార దుర్వినియోగమేనని అచ్చెన్నాయుడు లేఖలో తెలిపారు. కరుణాకర్‌రెడ్డి కుమారుడు అభినయ్‌రెడ్డి తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గంలో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేయబోతున్నారని, లక్ష్మీషా ప్రవర్తన వైసీపీ నేతలతో ఆయనకున్న దగ్గరి బంధాన్ని తెలుపుతోందని, రానున్న ఎన్నికల్లో అభినయ్‌రెడ్డికి అనుకూలంగా లక్ష్మీషా పనిచేసే అవకాశం ఉందని ఆయన ఆందో ళన వ్యక్తం చేశారు. తిరుపతి సెగ్మెంట్ ఎన్నికల కోణంలో చాలా సమస్యాత్మక ప్రాంతమని, 2019 ఎన్నికల్లోనూ వైసీపీ



అనేక దుర్మార్గాలకు పాల్పడంతో చాలా తక్కువ మార్జిన్ టీడీపీ ఆ సీటులో ఓడిపోయి కరుణాకర్‌రెడ్డి గెలిచాడని గుర్తు చేశారు.

ఇటీవల తిరుపతి పార్లమెంట్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లోనూ అధికారుల అండతో వైసీపీ చాలా అవకతవకాలకు పాల్పడిందని ఫిర్యాదులు వచ్చాయని, వీటిపైన విచారణ జరిపిన ఎన్నికల సంఘం అప్పట్లో ఈఆర్‌ఓగా పని చేసిన అన్నమయ్య జిల్లా కలెక్టర్‌పైన చర్యలు కూడా తీసుకుందని చెప్పారు. ఈ నేపథ్యంలో వైసీపీ నేతలతో అంటకాగుతున్న తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మీ షాను అక్కడి విధుల నుంచి తప్పించాలని అచ్చెన్నాయుడు లేఖలో కోరారు.

### ఆ 42 మంది ఎస్‌డిపివోలను మార్చండి

ఇటీవలే వైసీపీ ప్రభుత్వం 42మంది సబ్ డివిజనల్ పోలీసు అధికారుల(ఎస్‌డిపివో)ను బదిలీ చేశారని, రానున్న ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూలంగా పనిచేయాలని వారందరికీ డీజీపీ ఆదేశాలు ఇచ్చారని, వారు అదే స్థానాల్లో కొనసాగితే అక్కడ స్వేచ్ఛగా ఎన్నికలు జరిగే అవకాశమే లేదని కేంద్ర ఎన్నికల సంఘానికి అచ్చెన్నాయుడు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు లేఖ రాశారు.

కొత్తగా బదిలీ చేసిన ఎస్‌డిపివోలలో పది మంది అధికారులు సీఎం సామాజిక వర్గానికి చెందిన వారని, వీరంతా వారు పనిచేసిన స్థానాల్లో టీడీపీ నేతలను వేధించారని, తప్పుడు కేసుల్లో ఇరికించా రని తెలిపారు. ఈ కొత్త బదిలీలన్నీ కూడా టీడీపీకి సంప్రదాయంగా గట్టి పట్టు ఉన్న ప్రాంతాల్లో జరిగాయని, ఇది కచ్చితంగా ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడేందుకు చేసిన బదిలీ లేనని, వెనువెంటనే వీరిని అక్కడ నుండి బదిలీ చేసి, ఆ ప్రాంతాల్లో నిజాయితీగల అధికారులను నియమించాలని అచ్చెన్నాయుడు కోరారు.

### ఎన్నికల కోసమే ప్రకాశం జిల్లా ఎస్పీగా పరమేశ్వర్‌రెడ్డి బదిలీ

వైసీపీ అనుకూల అధికారిగా గుర్తింపు పొందిన తిరుపతి ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో ఆపార్టీకి లబ్ధి చేకూర్చేందుకే ప్రకాశం జిల్లా ఎస్పీగా బదిలీ చేశారని, వెనువెంటనే ఆయన్ను ఆ స్థానం నుండి తప్పించి, నిజాయితీ గల అధికారిని నియమించాలని ఎన్నికల సంఘానికి అచ్చెన్నాయుడు లేఖ రాశారు. గతంలో సీఎం జగన్‌కు వ్యక్తిగత భద్రతాధికారిగా పని చేసిన పరమేశ్వర్‌రెడ్డి తిరుపతి ఎస్పీగా పనిచేసినప్పుడు పూర్తిగా వైసీపీ కార్యకర్తలా పని చేశారని, వైసీపీ ఎమ్మెల్యేల అవినీతికి అండగా నిలిచి ప్రతిపక్ష నేతలపైన తప్పుడు కేసులు పెట్టారని చెప్పారు.

ప్రతిపక్ష నేతలు ప్రజాసమస్యలను లేవ నెత్తినప్పుడల్లా పరమేశ్వర్‌రెడ్డి వారికి వ్యతిరేకంగా హెచ్చరించినట్లు మాట్లాడిన ఉదంతాలను గుర్తుచేశారు. తిరుపతి ఎస్పీగా ఉన్నప్పుడు ఎన్నికల అక్రమాలకు సంబంధించి ఎన్ని ఫిర్యాదులు చేసినా ఒక్క దానిపై కూడా చర్యలు తీసుకోలేదని తెలిపారు. మరోవైపు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఒంగోలు ఎంపీ స్థానానికి పోటీ చేయబోతున్నా రని, ఒంగోలు ఎంపీ స్థానం ప్రకాశం జిల్లా పరిధిలో ఉందని, రానున్న ఎన్నికల్లో వైసీపీకి ముఖ్యంగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి అనుకూలంగా పనిచేసేందుకే పరమేశ్వర్‌రెడ్డిని ప్రకాశం జిల్లా ఎస్పీగా బదిలీ చేశారని, ఆయన్ను ఆ స్థానం నుంచి మార్చాలని అచ్చెన్నాయుడు కోరారు.



### తుది ఓటర్ల జాబితాలోనూ

# తప్పులు

### ప్రధాన ఎన్నికల అధికారికి వర్ల రామయ్య లేఖ

అమరావతి, చైతన్యరథం: గత నెల 22వ తేదీన ప్రకటించిన తుది ఓటర్ల జాబితాలోనూ ఇంకా తప్పులు ఉన్నాయని, వాటిని వెంటనే సరిచేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య లేఖ రాశారు. ఇప్పటికే వివిధ వార్తపత్రికల్లో వివిధ నియోజకవర్గాల ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను ఎత్తిచూపుతూ శనివారం నాడు లేఖ రాశారు.

తెనాలి అసెంబ్లీ నియోజకవర్గంలోని పెదరావురు గ్రామంలో, విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని కృష్ణలంక ప్రాంతంలో, పుత్తూరు నియోజకవర్గంలోని పరిధిలోని పుత్తూరు పట్టణంలో, కుప్పం నియోజకవర్గంలోని కుప్పం పట్టణంలో ఓటర్ల జాబితాలో బయటపడ్డ తప్పులను తెలుపుతూ లేఖ రాశారు. ఈ తప్పులపై సంబంధిత అధికారుల సరైన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని వర్ల రామయ్య కోరారు.

# ప్రజాకోర్టుకు జగన్



(మొదటి పేజీ తరువాయి)

2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ హామీ గాలికొదిలేశాడని, నిత్యావసర వస్తువుల ధరలు, పన్నులు, ఛార్జీలతో ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం మోపాడని దుయ్యబట్టారు. పెట్రోల్ డీజిల్ ధరలపై మాట తప్పి... జనం జేబులు కొల్లగొడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఎస్ రద్దు హామీపై మాట తప్పాడని, తెలియక హామీ ఇచ్చానంటూ తప్పించుకున్నాడన్నారు. మెడలు వంచైనా ప్రత్యేక హెూదా సాధిస్తానన్న హామీని ఎన్నికల సభల్లో ప్రస్తావించకపోవడం జగన్ దుర్మార్గపు రాజకీయానికి నిలువుటద్దమని ఎద్దేవా చేశారు. జలయజ్ఞం అంటూ ఆర్భాటంగా ప్రకటించి, ఒక్కటంటే ఒక్క ప్రాజెక్టూ పూర్తి చేయలేదని, ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ హామీని జగన్ మర్చిపోయాడని మండిపడ్డారు. సొంత జిల్లాలో ఏర్పాటు చేస్తానన్న స్టీల్ ప్లాంట్ నిర్మాణంపై నాలుక మడతేయడం జగన్‌కే సాధ్యమైందని ఎద్దేవా చేశారు. పోలీసులకు వీక్లీ ఆఫ్ హామీ గాలికొదిలేరంటూ.. ఇలా ఒక్కటని కాదు....జగన్ ఇచ్చిన ఏ హామీనీ అమలు చేయలేదని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

### 10 అంశాలపై చర్చకు పట్టు

పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలు హాజరైన టీడీఎల్పీ భేటీలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ప్రధానంగా చర్చ జరిగింది. సమావేశాల్లో మొత్తం పది అంశాలపై చర్చకు పట్టుబట్టాలని తెలుగుదేశం యోచిస్తోంది. అప్పుల ఊబిలో రాష్ట్రం, సౌర విద్యుత్ ప్రాజెక్టుల పేరిట ప్రభుత్వ పెద్దల బినామీలకు వేల ఎకరాల కేటాయింపు, అనుచిత రాయితీలు తదితర అంశాలపై టీడీఎల్పీ భేటీలో చర్చించారు. వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల బాదుడు, స్థానిక సంస్థల నిధుల దారి మళ్లింపు, బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయకపోవడాన్ని సభలో చర్చకు తేవాలని నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. విశాఖ రైల్వే జోన్‌కు అవసరమైన భూమి అప్పగించకుండా రాష్ట్ర ప్రభుత్వం మోకాలడ్డటంపై టీడీఎల్పీ చర్చించింది. కరవు మండలాల ప్రకటనలో వైఫల్యం, మిచౌంగ్ తుపాను బాధిత రైతుల్ని ఆదుకోవడంలో ప్రభుత్వ నిర్లక్ష్యంపైనా శాసనసభాపక్షం సుదీర్ఘంగా చర్చించింది. ఈ సందర్భంలో పవన్ కల్యాణ్‌తో భేటీ సారాంశాన్ని చంద్రబాబు నేతలకు వివరించారు. త్వరలో మూడు స్థానాలకు రాజ్యసభ ఎన్నికలు జరగనున్నందున అభ్యర్థిని నిలబెట్టే అంశంపైనా టీడీఎల్పీలో చర్చ జరిగినట్లు విశ్వసనీయ సమాచారం.

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

సంపాదకీయం

# మోసమూ.. శిక్ష..

స్నేహం చేయడానికి మోసం చేసినా తప్పులేదు.

కానీ -మోసం చేయడానికి స్నేహానికి దిగడం -దుర్మార్గం. రాష్ట్రంలో వైసీపీ ప్రధాన నాయకుడి ఎన్నికల ఎత్తులు చూస్తుంటే.. గుర్తుకువచ్చే మాట ఇది. ఒక్కఛాన్స్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి -ఈసారి తనను గెలిపించడానికి రెండుసార్లు బటన్ నొక్కమని రాష్ట్ర ప్రజల ముందు సాగిలబడుతున్నారు. అవ్వా తాతా, అక్కా చెల్లీ, అన్నా తమ్ముడూ అంటూ రాష్ట్ర ప్రజానీకంతో వరుసలు కలుపుతున్నారు. ఎలాంటి సాయంకావాలన్నా మీ మేనమామ ఉన్నాడని గుర్తు పెట్టు కోండి అంటూ యువతకు స్నేహహస్తం చాస్తున్నారు. మనమంతా ఒక కుటుంబం.. ఒకే కుటుంబమంటూ మెత్తని మాటలతో మచ్చికకు దిగుతున్నారు.తాడేపల్లి ప్యాలెస్‌లోకి తనవాళ్లను, సొంతవాళ్లనే రానివ్వని జగన్.. ఇప్పుడు ప్యాలెస్ వదిలి ప్రజల వద్దకు రెక్కలు కదుతున్నారు. ఇదంతా ఎందుకు? అంటే-ఐదేళ్ల ముఖ్యమంత్రి పదవికి 'గడువుకాలం' దగ్గరపడటమే. ఒకటో తరగతి పిల్లాడినడిగినా చెప్పేదిదే. ఎన్నికల స్నేహానికి.. దాని మాటున దాగిన మోసానికి అధికారపక్షం పెట్టుకున్న పేరు-సిద్ధం.

ముఖ్యమంత్రి గద్దెనెక్కక మునుపు జగన్ మేనిఫెస్టో రూపంలో ప్రజలకు ఇచ్చిన హామీలు కోకొల్లలు. గద్దెనెక్కిన తరువాత హామీలను నెరవేర్చకపోగా.. ప్రశ్నించిన వాళ్లపై కేసులు పెట్టి వేధించిన సంఘటనలూ కోకొల్లలు. ఇదే కదా మోసం అంటూ నిలదీసిన విపక్షాలపట్ల అమర్యాదగా ప్రవర్తించిన దుస్సాహస ఘట్టాలూ లెక్కలేనన్ని. వీటిని తోసిరాజని -మరో పెద్ద మోసానికి తెరలేపింది అధికారపక్షం వైసీపీ. తాను ప్రకటించిన మేనిఫెస్టోలో 99 శాతం హామీలను నేరవేర్చినట్టు సిద్ధం వేదికలమీద ప్రకటించుకుంది. వాస్తవానికి మేనిఫెస్టో,నవరత్న పథకాల రూపంలో అధికారపక్షం ఇచ్చిన హామీలు 199. వాటిలో అమలైనవి 17, పాక్షిక అమలు 43, అమలుకానివి 109. అంటే -55 శాతం హామీలు గాలిలో కలిసిపోయాయి. జగన్ పాదయాత్రలో రాష్ట్రంపై 51 హామీలు గుమ్మరించి.. ఒక్కటంటే ఒక్కటి నెరవేర్చారు. జిల్లా, నియోజకవర్గ పర్యటనల్లోనే అర్థసహస్ర హామీలు గుప్పించి.. నెరవేర్చింది పట్టుమని పదికూడా లేవు. ఏతావాతా -730 హామీలు గుప్పించిన జగన్‌రెడ్డి, తన పాలనా కాలంలో పదిహేను శాతం కూడా పూర్తి చేయలేకపోయారు. 85 శాతం హామీలకు ఎగనామం పెట్టిన జగన్‌రెడ్డి ప్రభుత్వం -రాష్ట్రాన్ని పక్కాగా మోసం చేసిందన్నది విపక్షాల వాదన. హామీలు నెరవేర్చడానికి 12 లక్షల కోట్లు తెచ్చినట్టు అధికారపక్షం లెక్కలు చూపుతుంటే -జగన్‌రెడ్డి మోసం విలువ 12 లక్షల కోట్లంటూ విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి.

ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 420 ప్రకారం -మోసగాళ్లకు ఏడేళ్ల జైలు. జరిమానా కూడా పడొచ్చు. అధికారం కోసం అబద్ధాలు చెప్పి.. గద్దెనెక్కిన తరువాత రాష్ట్రాన్నే మోసం చేసిన జగన్‌కు ఎలాంటి శిక్షపడాలి? గద్దెనెక్కిన తరువాత వ్యక్తిగత నేరాల్లో శిక్షలనుంచి తప్పించుకోడానికి వ్యవస్థలను మేనేజ్ చేస్తున్న జగన్‌కు -ఏ కోర్టులు శిక్ష విధిస్తాయి? అందుకే ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం -ప్రజా కోర్టును ఆశ్రయిస్తోంది. జగన్ నెరవేర్చని హామీలపై టీడీఎల్పీ -ప్రజాకోర్టుముందు చార్జ్‌షీట్ ఉంచింది. విద్యుత్ ఛార్జీలు పెంచేదిలేదని నమ్మించి.. రాష్ట్రంపై 64వేల కోట్ల విద్యుత్ భారాన్ని మోపడం నుంచి.. మద్య నిషేధ హామీని తుంగలోతొక్కి అప్పుల కోసం రాష్ట్రాన్ని కుదువపెట్టడం, గాలికి వదిలేసిన 2.3 లక్షల ఉద్యోగాల భర్తీ, పెచ్చుమీరుతున్న నిత్యావసరాల ధరలు, ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్.. ఇలా ఒకటీ రెండూ కాదు, మోసానికి పాల్పడిన 621 హామీల జాబితాను ప్రజాకోర్టు ముందు ఉంచబోతుంది తెలుగుదేశం.

నియంత కాలానికి పరిస్థితులు ప్రతికూలిస్తున్నాయి. ఎన్నికల ఎదుర్కోవాల్సిన తరుణంలో -చేసింది చెప్పుకోవడానికి పుంజీడు నిజాలు, పుట్టెడు అబద్ధాలే మిగిలాయి. ఈ పరిస్థితుల్లో మోసాన్ని స్నేహంతో కప్పిపుచ్చడానికి అధికారపక్ష ప్రధాన నాయకుడు జగన్ రాష్ట్రానికి స్నేహహస్తం చాస్తున్నారు. 57 నెలలపాటు రాష్ట్రానికి అరాచకం చూపించిన జగన్ -ప్రజలతో కుటుంబ వరుసలు కలుపుతూ.. పార్టీలో కొత్త పదవుల ఆశ చూపిస్తున్నారు. ఆ పదవులే -ఎన్నికల స్టార్ కాంపెయినర్స్. ప్రతి ఇంటికీ వెళ్లమని, ప్రతి గడపనూ తొక్కమని.. ఇప్పటి వరకూ తాను చెప్పిన సంక్షేమ అబద్ధాలను ఎలుగెత్తి చాటమని నిస్సిగ్గుగా పిలుపునివ్వడం -దిగజారుడు రాజకీయానికి పరాకాష్ట. దీనికి మరోవైపు -వైసీపీ ప్రభుత్వ బృందంలో ప్రతి ఒక్కరూ స్థాయికి తగ్గ దోపిడీతో రాష్ట్రాన్ని విధ్వంసానికి గురి చేశారని, వ్యవస్థల విచ్ఛిన్నానికి పాల్పడ్డారన్న అభియోగాలూ ఒక్కొక్కటిగా నిజమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో-ప్రజాకోర్టు న్యాయమూర్తులైన ప్రజలు ఎలాంటి తీర్పునిస్తారో, ఎలాంటి శిక్ష విధిస్తారో వేచి చూడాలి.

## మాటకు మాట



**సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే జగన్‌కే ఓట్లెయ్యాలి.**

- ఐటీ మంత్రి అమర్‌నాథ్



కామన్ మ్యాన్:

*మీరు భలే కామెడీలు చేస్తారండీ మంత్రిగారూ! కఠోర అబద్ధాల్ని కూడా కోడి గుడ్డెట్టినంత వీజీగా గంపకింద పెట్టేస్తారుగా. జగనొచ్చాక -ఉన్న పథకాల్నే గొరిగేశాడ్రా బాబూ అని మేం అగోరిస్తుంటే.. మళ్లీ రెడ్డొచ్చి మొదలెడతానంటావేంటి. రాష్ట్రంలో దుర్భిణిపెట్టి వెతికినా కనిపించని సంక్షేమం మీ కళ్లకే కనిపిస్తుంది. పైగా అది కొనసాగాలంటే.. జగనుకే ఓటెయ్యమని ట్యాగులైనూ. దరిద్ర మట్టానికి రెండడుగుల ఎత్తుకు చేరుకున్న రాష్ట్రం బాగోగులు బాబొచ్చాక ఎలాగూ చూసుకుంటాడుగానీ, ఎగ్ మార్కెట్ రేటు మరీ పడిపోతుందట. దాన్ని నిలబెట్టే పనేమైనా ఉంటే చూసుకో. ఓట్లవరికి వెయ్యాలో జనం చూసుకుంటారులే.*

# ఏం చేశావని.. ఆసరా?

*అక్క చెల్లెమ్మలకు లక్షల కోట్లు దోచి పెట్టానని జగన్ రెడ్డి చెప్తున్నది అబద్ధం. అదే అక్క చెల్లెమ్మలు డ్వాక్రా ఖాతాల్లో మూలధనంగా దాచుకున్న వేల కోట్లను కొల్లగొడుతున్నాడన్నది నిజం. మహిళల ఆర్థిక స్వావలంబన సంకల్పంతో చంద్రబాబు డ్వాక్రా సంఘాలకు శ్రీకారం చుడితే, జగన్‌రెడ్డి నిర్వీర్యం చేశాడు. సంక్షేమ పథకాలను అక్క చెల్లెమ్మల ఓట్లకు వాడుకొని, అవసరం తీరాక కోతలు కోశాడు. మహిళల ఆసరా తీసుకుని గద్దెనెక్కి.. 'ఆసరా' ఆశలు చూపించి అక్క చెల్లెమ్మల సాధికారతను నిర్వీర్యం చేసి.. మరోసారి తన గెలుపునకు ఆసరానిమ్మని జగన్ కోరడాన్ని చూస్తుంటే. ఇది కదా 'వైసీపీ చారిత్రక మోసం' -అనిపించక మానదు.*

'57 నెలల్లో మన జగనన్న 124సార్లు బటన్ నొక్కి రూ. 2.55 లక్షల కోట్లు నగదు నేరుగా మనందరి ఖాతాల్లో జమ చేశారు. అలాంటి ఆయన కోసం మనం కేవలం రెండు బటన్లు నొక్కలేమా? అని ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలి'. - ఇదీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దెందులూరు సిద్ధం సభావేదిక నుంచి అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన పిలుపు. -మళ్లీ తను గద్దె నెక్కడానికి అక్కచెల్లెమ్మల 'ఆసరా' అడుగుతున్నారు. ఒక్కసారి ఆసరా ఇచ్చి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టినందుకే బతుకు -'ఆసరా' పీకేశాడు. మళ్లీ ఇప్పుడు అదే మాయమాటలు నమ్మాలా? అన్నది అక్కచెల్లెమ్మల మదిని తొలిచేస్తున్న సందేహం. వైసీపీ మేనిఫెస్టోను పవిత్ర గ్రంథాలతో పోలుస్తూ.. ఇచ్చిన హామీలను 99 శాతం పూర్తి చేశామని దానిపైనే ఒట్లు వేస్తూ.. అక్కచెల్లెమ్మలను వంచిస్తున్న జగన్‌రెడ్డి దురాలోచనలు జనం పసిగట్టరనుకోవడం వైసీపీ భ్రమ.

వైసీపీ అధికారంలోకి రాకమునుపు -పవిత్ర మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రధాన హామీ.. డ్వాక్రా రుణాల పూర్తి మాఫీ. కాని -అధికారంలోకి వచ్చిన తరువాత సంపూర్ణ అమలుకు శఠగోపం పెట్టారు. రాష్ట్రంలో కోటీ 14 లక్షల మంది డ్వాక్రా మహిళలుంటే, 79 లక్షల మందికే 'ఆసరా' అంటూ చేతులెత్తేశారు. సకాలంలో డ్వాక్రా రుణాలు చెల్లించిన 75శాతం మందిని గాలికొదిలేశారు. ఇదీ -జగన్ మొదటి మోసం.రాష్ట్రంలో కోటిమంది పైనే డ్వాక్రా మహిళలుంటే.. 'ఆసరా' అందుకున్నవాళ్లు అరకోటిలో సగం. ఆ 25శాతం మంది లోనూ పదివేల పైన రుణం తీసుకున్నవాళ్ల సంఖ్య బహుతక్కువ. మరి-కోటాను కోట్లు ఏమిచ్చారన్నదే సమాధానం లేని ప్రశ్న.

డ్వాక్రా మహిళల ఖాతాల్లోని రుణ మొత్తాలను నాలుగు విడతల్లో మాఫీ చేస్తానన్నాడు జగన్. కానీ, మాఫీ చేసిన మొత్తమెంత? అంటే పిసరంత. ఎస్సీ, ఎస్టీ మహిళల గ్రూపులకు లక్షన్నరకు మించి బ్యాంకులు రుణాలివ్వవు. బీసీలకైతే 2 నుంచి 3 లక్షలు ఇస్తున్నాయి. మిగిలిన వర్గాలకు 5 నుంచి 15 లక్షల వరకు రుణాలిస్తాయి. ఈ ప్రాతిపదికన చూస్తే -ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల మహిళలకు అతి తక్కువ రుణాలే రద్దయ్యాయి. పైగా ప్రకటించే నాటికి ఈ వర్గాల డ్వాక్రా మహిళలు తమ రుణాలను దాదాపుగా కట్టేశారు. కొసరు రుణాలను పాక్షికంగా మాఫీ చేసి మోసం చేయడమే కాకుండా -ప్రతి సభలోనూ నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ అని కల్లబొల్లి మాటలు చెప్పడం జగన్‌కే చెల్లింది. తెలుగుదేశం హయాంతో పోల్చి చూస్తే -డ్వాక్రా మహిళల జీవన ప్రమాణాలు వైసీపీ హయాంలో తిరోగమన దిశలోనే ఉన్నాయన్నది నిఖార్సయిన నిజం.

చంద్రబాబు హయాంలో పొదుపు మహిళలకు సున్నా వడ్డీ రుణ మొత్తాన్ని రూ.5 లక్షల వరకు వర్తింపజేశారు. తనను గద్దెనెక్కిస్తే -అధికారంలోకి రాగానే ఆ రుణ పరిమితిని రూ.10 లక్షలకు పెంచుతానని నమ్మించిన జగన్, తీరా అధికారంలోకి రాగానే రుణ పరిమితిని 3 లక్షలకు కుదించడం 'ఆసరా' ఇచ్చిన మహిళలను వంచించడమే. ఇక్కడ తిరకాసు ఏటంటే -ఆ మూడు లక్షలకూ సున్నా వడ్డీని కేంద్రమే భరించడం. ఇక జగన్‌రెడ్డి ఇచ్చిందేంటో? అక్కచెల్లెమ్మలే ఆలోచించాలి. వృద్ధాప్యంలో ఆదుకుంటాయని డ్వాక్రా మహిళలను నమ్మబలికి -పొదుపుతో వాళ్లు దాచుకున్న రూ.2,118కోట్ల అభయహస్తం నిధులనూ దారి మళ్లించటం జగన్ సర్కారుకే సాధ్యమైంది. ఉన్నతి పథకంతో ఎస్సీ, ఎస్టీ మహిళలకు చంద్రబాబు రూ.800 కోట్లిస్తే.. జగన్‌రెడ్డి ఆ పథకాన్ని రద్దు చేశారు. 45ఏళ్లకే పెన్షన్ అని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక నాలుక మడతేశారు. అక్క చెల్లెమ్మలకు వైసీపీ చేస్తోన్న సాయం నభూతో నభవిష్యతి అని ప్రగల్భాలు పలుకుతూ -అధికారంలోకి వచ్చే వరకూ మహిళల ఆసరా తీసుకుని.. తరువాత వెట్టి కూలీలకంటే హీనంగా మార్చడం జగన్ నైజానికి నిలువుటద్దం. ప్రతి ప్రభుత్వ కార్యక్రమానికి డ్వాక్రా మహిళలను తరలిస్తూ, అందుకయ్యే ఖర్చునూ వారితోనే పెట్టించి డ్వాక్రా సంఘాల నిధులు హారతి కర్పూరం చేశారు. 57 నెలల పదవీకాలంలో -నిత్యావసరాల ధరలు, అప్పులు, పన్నులు, ఛార్జీలతో ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం మోపిన జగన్.. తిరిగి తనకు స్టార్ కాంపెయినర్లుగా అక్కచెల్లెమ్మలే రోడ్డెక్కాలని పిలుపునివ్వడం దారుణం.

సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేసిన సమయానికి డ్వాక్రా రుణాలు రూ.13,655. ఒక్కొక్కరికీ పదివేలు చొప్పున మూడు విడతల్లో రూ.8,500 కోట్ల రుణ మాఫీ చేశారు. సమన్యాయం సదుద్దేశంతో పసుపు-కుంకుమ కింద 2018-19లో రూ.10 వేల కోట్లు అందించారు. వడ్డీ రాయితీ కింద రూ.2,514 కోట్లు ఇచ్చారు. అయినా టీడీపీ రుణమాఫీ చేయలేదంటూ జగన్‌రెడ్డి విష ప్రచారం చేయడం విడ్డూరం. మహిళల ఆర్థిక స్వావలంబన సంకల్పంతో చంద్రబాబు డ్వాక్రా సంఘాలకు శ్రీకారం చుడితే, జగన్‌రెడ్డి వాటిని నిర్వీర్యం చేశారు. పొదుపు మహిళలు దశాబ్దాలుగా పైసా పైసా కూడబెట్టుకుని బ్యాంకుల్లో జమచేసుకున్న రూ.8,702 కోట్ల మూలధనాన్ని కొల్లగొడుతున్నారు.

## కుక్క కాటు... చెప్పు దెబ్బ

నీలివార్త

# '57 నెలల్లో జరిగిన మంచిపై పెత్తందార్లు దాడి చేస్తున్నారు'

## నిప్పులాంటి నిజం



- నిన్ను మించిన పెత్తందారు ఎవరున్నారు జగన్‌రెడ్డి? ఇదే విషాయన్ని నీ పార్టీ తరుపున గెలిచిన దళిత, బలహీన వర్గాల ఎమ్మెల్యేలే చెప్పారు కదా..వినిపించలేదా..?
- నీ 57 నెలల పాలనలో చరిత్రలో జరగనన్ని దాడులు ఎస్సీ,ఎస్టీలపై జరిగాయి...వరుస పెట్టి గుర్తు చేయమంటావా?
- దళిత యువకుడైన సుబ్రమణ్యంను చంపి ఇంటికి పార్శిల్ చేసిన పెత్తందారు నీ తాబేదారు కాదా?
- మాచర్ల నియోజకవర్గంలో చంద్రయ్య అనే బీసీ నేతను నడి రోడ్డుపైన నరికి చంపింది... అణవణువునా అగ్రకుల అహంకారాన్ని నింపుకున్న నీ సామాజిక వర్గ నేతలు కాదా?
- నీ 57 నెలల పాలనలో జరిగిన మంచి ఏంటి...చంద్రబాబు హయంలో బడుగు,బలహీన వర్గాలు సొంత కాళ్లపై నిలబడేందుకు అమలు చేసిన 130 పథకాలను రద్దు చేయడమా?
- మద్యపానాన్ని నిషేధిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి... నాసిరకం మద్యం తాగించి 30వేల మంది ప్రాణాల తీసి ఆ ఆడపడుచుల తాళిబొట్లు తెంచడమా నీవు చేసిన మంచి?
- పన్నులు, ధరల, ఛార్జీల మోతతో ప్రజలపైన పడి బాదుడే బాదుడు అంటూ ఒక్కో కుటుంబంపై 8 లక్షల భారం మోపడమా నీవు చేసిన అతిపెద్ద మంచి?
- పెత్తందారులు అనే కొత్త స్లోగన్‌తో బడుగులను మరోసారి మోసం చేయాలని చేసే ప్రయత్నాలను నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరు జగన్‌రెడ్డి. కానీ మరో మూడు నెలల్లో నీ ప్రభుతానికీ చమరగీతం పాడేది మాత్రం ఈ బడుగు బలహీన వర్గాలే... గుర్తుపెట్టుకో..!

## ప్రజలను రెచ్చగొట్టి గెలిచే వారికి

# గుణపాఠం తప్పదు: వెంకయ్యనాయుడు

## పద్మా పురస్కార గ్రహీతలకు తెలంగాణ ప్రభుత్వ సన్మానం

హైదరాబాద్: రాజకీయాల్లో ప్రమాణాలు తగ్గిపోతున్నాయని, దీన్ని సరిదిద్దాల్సిన కర్తవ్యం మనందరిదని మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు అన్నారు. ఏ రంగంలో అయినా విలువలు పాటించడం ముఖ్యమని చెప్పారు. అసెంబ్లీ, పార్లమెంట్‌లో జరిగే గొడవలు ప్రజల్లో ఆందోళన కల్గిస్తున్నాయని, నీతి, నిజాయితీ లేని వారికి, ప్రజలను రెచ్చగొట్టి గెలిచే వారికి గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. తన జీవితంలో అవార్డులు, సన్మానాలు పెద్దగా తీసుకోలేదని అన్నారు. పద్మవిభూషణ్ పురస్కారం ఇస్తున్నట్లు కేంద్రం చెబితే ప్రధాని మోదీపై గౌరవంతో అంగీకరించానని చెప్పారు. పద్మ అవార్డులకు ఎంపికైన తెలుగు వారిని తెలంగాణ ప్రభుత్వం ఆదివారం శిల్పకళావేదికలో సన్మానించింది. పద్మవిభూషణ్ పురస్కారానికి ఎంపికైన వెంకయ్యనాయుడు, చిరంజీవితోపాటు పద్మ శ్రీ అవార్డులు అందుకున్న వారిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు సన్మానించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ పద్మా పురస్కారాలకు ఎంపికలో కొత్త విధానం కనిపిస్తోందని, గుర్తింపు పొందని వ్యక్తులకు అది లభించేలా పద్మ అవార్డులు ప్రకటించారని, మట్టిలో మాణిక్యాలను గుర్తించి ఈ పురస్కారాలు ఇవ్వడం గొప్ప విషయమని అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ "ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తులు విలువలు పాటించాలి. తెలుగు కళామతల్లికి ఎన్టీఆర్, ఏఎన్నార్ రెండు కళ్లు.. చిరంజీవి మూడో కన్ను. పట్టుదల, కృషి ఉంటే ఏదైనా సాధ్యమే. ప్రేక్షకుల్ని అలరించేందుకు శ్రమించడం ఒకెత్తు అయితే... అసభ్యత, అశ్లీలం, హింసకు తావివ్వకుండా ఇంతకాలం నటించడం మరో ఎత్తు. ఈ విషయంలో చిరంజీవిని ఇతరులు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది. బ్లడ్ బ్యాంక్ స్థాపించి, నిరంతరంగా సేవలు అందించడం అభినందించదగ్గ విషయం. ఇష్టపడే పనిని కష్టపడి చేస్తే నష్టంఉండదు. ఇందుకు ఆయన జీవితమే ఓ ఉదాహరణ" అని పేర్కొన్నారు. పద్మా అవార్డు గ్రహీతలను సన్మానించిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు.




### వెంకయ్య వాగ్ధాటికి అభిమానిని: చిరంజీవి

రాజకీయాల్లో వెంకయ్యనాయుడు నిజమైన రాజనీతిజ్ఞుడని చిరంజీవి కొనియాడారు. వాజ్‌పేయి అంతటి హుందాతనం ఆయనలో ఉందన్నారు. వెంకయ్య వాగ్ధాటికి తాను పెద్ద అభిమానినని, చిన్నప్పటి నుండి తమకు ఆయన స్ఫూర్తిని అన్నారు. రాజకీయాల్లో రానురాను దుర్భాషలు ఎక్కువయిపోతు న్నాయని, నోరుజారి వ్యక్తిగత విమర్శలు చేసే వారికి బుద్ధిచెప్పే శక్తి ప్రజలకే ఉందన్నారు. చిరంజీవి మాట్లాడుతూ "పద్మవిభూషణ్ పురస్కారం వచ్చాక వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు, అభిమానులు ప్రశంసలు కురిపిస్తుంటే చాలా ఆనందంగా ఉంది. ప్రతి ఒక్కరూ మనసారా ఆశీర్వదిస్తుంటే ఈ జన్మకిది చాలు అనిపిస్తోంది. మా అమ్మానాన్నల పుణ్యఫలం నాకు సంక్రమించింది. ప్రభుత్వం వెంటనే స్పందించి పద్మ అవార్డులకు ఎంపికైన వారిని సన్మానించాలనే ఆలోచన చేయడం బహుశా ఇదే మొదటిసారి. ఇందుకు సీఎం, మంత్రులకు ధన్యవాదాలు. దీంతో కళలు, కళాకారులకు ప్రోత్సాహం అందించినట్లవు తుంది" అని పేర్కొన్నారు.

## పవన్ సమక్షంలో జనసేనలో చేరిన ఎంపీ బాలశౌరి




మంగళగిరి, చైతన్యరథం: మచిలీపట్నం ఎంపీ బాలశౌరి జనసేనపార్టీలో చేరారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సమక్షంలో ఆయన జనసేన తీర్థం పుచ్చుకున్నారు. జనసేనాని పవన్ కండువా కప్పి బాలశౌరిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీతో పాటు ఆయన కుమారుడు అనుదీప్ కూడా జనసేనలో చేరారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ కీలకనేతలు నాదెండ్ల మనోహర్, నాగబాబు పాల్గొన్నారు. పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరడం ఎంతో గర్వకారణంగా ఉందని బాలశౌరి ఉందన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదంటూ వైసీపీ పాలనపై ఆయన విమర్శలు గుప్పించారు. 2004 లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశీస్సులతో తెనాలి పార్లమెంట్ సభ్యుడిగా తాను, తెనాలి అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యేగా నాదెండ్ల మనోహర్ పనిచేశామని ఆయన చెప్పారు. ఆ ఐదేళ్లలో చాలా అభివృద్ధి పనులు చేశామని, ప్రస్తుతం అలాంటి పరిస్థితిలేదన్నారు. పులిచింతల ప్రాజెక్టుకు సంబంధించి ఒక్క అడుగు కూడా ముందుకు పడడం లేదన్నారు. పవణ్ కల్యాణ్‌లో ప్రశ్నించే గుణం ఉందని, అందుకే ప్రభుత్వం ఉద్ధానం కిడ్నీ సమస్యను పరిష్కరించిందని అన్నారు.

## త్వరలో భవిష్యత్ కార్యాచరణ

### వైకాపా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

విజయవాడ: త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని ఎన్టీఆర్ జిల్లా మైలవరం వైకాపా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తెలిపారు.ఆదివారం నియోజకవర్గ, మండలస్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. సోమవారం ఐతవరంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించి చర్చించనున్నట్టు చెప్పారు. వారి అభిప్రాయాలు తీసుకున్న తర్వాత మీడియా సమావేశం నిర్వహించి అన్ని విషయాలు చెబుతానని వసంతకృష్ణ ప్రసాద్ తెలిపారు. వైకాపా అధిష్ఠానం ఇటీవల మైలవరం అసెంబ్లీ ఇన్‌ఛార్జిగా జడ్పీటీసీ సభ్యుడు సర్నాల తిరుపతిరావు యాదవ్‌ను నియమించింది. దీంతో



స్థానిక ఎమ్మెల్యే వర్గం సీఎం జగన్ తీరుపై గుర్రుగా ఉంది. ఈ నేపథ్యంలో వసంత కృష్ణప్రసాద్ వైకాపాను వీడతారనే ప్రచారం జరుగుతోంది. నేటి సమావేశంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేదానిపై రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది.

## ఏ మొహంతో 'సిద్ధం' జగన్‌రెడ్డి?



అమరావతి, చైతన్యరథం: కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తూ, ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న మద్యపానాన్ని నిషేధించిన తర్వాతే తిరిగి ఓట్లు అడుగుతానని గత ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చి.. ఆ హామీని తుంగలో తొక్కి ఏ మొహం పెట్టుకొని మరలా 'సిద్ధం' అంటున్నావని ప్రజలు ప్రశ్నిస్తున్నారని తెలుగుదేశం అధికార ప్రతినిధులు వెలిబుచ్చారు. తేదేపా సీనియర్ నాయకుడు టీడీ జనార్ధన్ ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన తేదేపా అధికార ప్రతినిధుల సమావేశంలో ముఖ్య మంత్రిగా జగన్‌రెడ్డి పాల్పడిన ప్రజా వంచన, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై మూడు గంటల పాటు విస్తృతంగా చర్చ జరిగింది. ప్రతిపక్ష నాయకునిగా జగన్‌రెడ్డి ఇచ్చిన హామీలు, అధికారంలోకి వచ్చాక వాటిని గాలికొదిలేసిన తీరు తెన్నులపై ప్రజల్లో విస్తృతంగా చర్చ జరుగుతోందని అధికార ప్రతినిధులు అన్నారు. ఇప్పటికే జగన్‌రెడ్డి వంచనాత్మక, విధ్వంసక పాలనతో విసిగివేసారిన అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి రగులుతోందని, ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఈ వ్యతిరేకత తీవ్ర ప్రభంజనంగా మారుతుందని, అధికార వైసీపీ కూకటివేళ్లతో పెకిలించ బడటం తథ్యమని వారు స్పష్టం చేశారు.

తన ప్రారంభోపన్యాసంలో టీడీ జనార్ధన్ గత ఎన్నిక లకు ముందు జగన్‌రెడ్డి మొత్తం 730 హామీలు ఇచ్చారని, అందులో 85శాతం హామీలు ఏమాత్రం అమలుకు నోచుకోలేదని, కేవలం 21హామీలు మాత్రమే అమలయ్యాయని ఆయన వివరించారు. అయినా నిస్సిగ్గుగా 99.05శాతం హామీలు అమలు చేశామని ప్రజలను మభ్యపెట్టడానికి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నిరంతరం అబద్ధాలు ఆడుతున్నారని, ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఈ విధంగా హామీల అమలులో ప్రజలను పూర్తిగా మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి రెండో ఛాన్స్ కోరే నైతిక హక్కు లేదని ఆయన అన్నారు. నాటి తెలుగుదేశం ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వ్యతిరేకంగా పూర్తి అసత్యాలతో కూడిన దుష్ప్రచారానికి పాల్పడి ఒక్క ఛాన్స్ ఇవ్వండంటూ ప్రజలను ప్రాధేయపడి అధికారం లోకి వచ్చిన వెంటనే తన అసలు రంగు బయట పెట్టుకున్నారని జనార్ధన్ తీవ్రంగా ధ్వజమెత్తారు. నాటి చంద్రబాబు సత్పరిపాలన, నేటి దుష్పరిపాలనను బేరీజు వేసుకొని ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారని, పూర్తిగా మోసానికి గురైన రాష్ట్ర ప్రజానీకం అతి త్వరలో మోసపు రెడ్డికి తగిన శాస్తి చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. దొంగముద్దులతో నాడు ప్రజలను తప్పుదోవ పట్టించిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చెంపలు వాయించడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.

గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ముఖ్య మంత్రి చంద్రబాబు దార్శనికతతో రాష్ట్రం సాధించిన ప్రగతిని.. నేటి జగన్‌రెడ్డి ప్రభుత్వంలో కుక్కలు చింపిన విస్తరిలా తయారైన రాష్ట్ర పరిస్థితిని అవలోకన చేసుకుంటూ ప్రజలు ఖిన్నులవుతున్నారని, ఈ చీకటి త్వరలోనే తొలగిపోయి రాష్ట్రంలో చంద్రకాంతులు విరజిల్లుతాయని ఆయన స్పష్టం చేశారు.

ఎంతో ప్రాముఖ్యత కల్గిన బాధ్యతలు నిర్వహిస్తున్న తేదేపా అధికార ప్రతినిధులు రాష్ట్ర ప్రజలను మరింత చైతన్యవంతులు చేసే దిశలో గట్టి ప్రయత్నాలు చేయాలని, రానున్న రెండు నెలలు రాష్ట్ర ప్రజల బంగారు భవితకు బాటలు వేయడానికి అత్యంత కీలకమని జనార్ధన్ అభిప్రాయపడ్డారు.

తేదేపా నాలెడ్జ్ కమిటీ ఛైర్మన్ గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ రానున్న రెండు నెలల్లో ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ల వలసిన వివిధ అంశాల గురించి విపులంగా వివరించారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నిత్యం వల్లెవేసే అబద్ధాలను సాక్ష్యాధారాలతో ఎండగట్టాలని, జగన్‌రెడ్డి పాల్పడుతున్న సహజవనరుల దోపిడీ, భూకబ్జాలు, అవినీతి, ఎస్‌సి, ఎస్‌టి, బీసీల వ్యతిరేక విధానాలు, రైతాంగం దోపిడీ, ఇరిగేషన్ వంటి పలు ప్రాధాన్యతా రంగాల విధ్వంసాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు.

ఈ సమావేశంలో పాల్గొన్న తేదేపా అధికార ప్రతి నిధులు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అసమర్థ, అరాచక అవినీతి పాలనకు సామాన్యుని జీవితం కకావికలం అయిన తీరును వివరించి.. త్వరలో రానున్న ఎన్నికలలో వెల్లివిరుస్తున్న ప్రజా చైతన్యంతో తేదేపా విజయం ఖాయమని స్పష్టం చేశారు.

చైతన్యరథం

# చంద్రబాబు, పవన్ సుదీర్ఘ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఈనెల 8వ తేదీన మరోసారి భేటీ అయి పొత్తుపై మరింత స్పష్టతకు రావాలని నిర్ణయించారు.

**రెండు దఫాలుగా చర్చలు**

ఆదివారం నాడు చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ రెండు దఫాలుగా భేటీ అయ్యారు. మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి పవన్ కళ్యాణ్ చేరుకున్నారు. ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి టీడీపీ అధినేత చంద్రబాబు, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు సాదర స్వాగతం పలికారు. ఆ తర్వాత చంద్రబాబు, పవన్ ఇద్దరూ భేటీ అయ్యి చర్చలు జరిపారు. దాదాపు మూడు గంటల పాటు ఈ చర్చలు సాగాయి. అనంతరం పవన్ కళ్యాణ్ మంగళగిరిలోని తన పార్టీ కార్యాలయానికి చేరుకొని ఎంపీ బాలశౌరి తన పార్టీలో చేరే కార్యక్రమంలో పాల్గొన్నారు. నేటి నుండి అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో చంద్రబాబు టీడీఎల్పీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ రెండు కార్యక్రమాలు ముగిసిన తర్వాత ఇద్దరు మళ్లీ రాత్రి 9.30 గంటల తిరిగి భేటీ అవ్వగా గంట సేపట్లో ముగిసింది. పొత్తుకు ముందుకు తీసుకుపోవటంలో





భాగంగా ఇప్పటికే పలుమార్లు వీరిద్దరూ భేటీ అయి చర్చలు జరిపారు. ప్రస్తుతం ఈ చర్చలు తుది ఘట్టానికి చేరుకున్నాయి.

**ఉమ్మడి మేనిఫెస్టో, ఉమ్మడి సభలపైనా చర్చలు**

సీట్ల సర్దుబాటుతోపాటు ఉమ్మడి మేనిఫెస్టో ప్రకటన, ఉమ్మడి సభల నిర్వహణపైన కూడా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చర్చించుకున్నారు. రాజమహేంద్రవరంలో జరిగిన మహానాడులో టీడీపీ ఇప్పటికే సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టోను ప్రకటించింది. మహాశక్తి, యువగళం, అన్నదాత, ఇంటింటికీ నీరు, బీసీలకు రక్షణ చట్టం, పూర్ టూ రిచ్ అనే ఆరు పథకాలతో సూపర్ సిక్స్ మేనిఫెస్టోను ప్రకటించింది. వీటిని ఇప్పటికే టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్తున్నాయి. మరోవైపు జనసేన షణ్ముఖ వ్యూహం పేరుతో కొన్ని పథకాలను ప్రతిపాదించింది. ముఖ్యంగా యువతను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తయారు చేసేందుకు ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయల రుణ సహాయం అందించే పథకం, మత్స్యకారులకు ప్రత్యేక పథకం, మహిళా రక్షణకు ప్రత్యేక చర్యలు పేరుతో కొన్ని పథకాలను ప్రచారంలో పెట్టింది. ప్రస్తుత చర్చల్లో రెండు పార్టీలూ కలిసి ఉమ్మడి మేనిఫెస్టోను ఎలా రూపొందించాలి, ఇప్పటికే ప్రకటించిన హామీలు కాక, కొత్తగా ఏమి ప్రకటించాలి అనే విషయాలపై చర్చించారు. దీనిపై కూడా దాదాపు ఒక అంగీకారానికి వచ్చినట్లు తెలిసింది. దీంతో పాటు ఉమ్మడిగా సభలు నిర్వహించడంపై కూడా ఇరు అధినేతలు చర్చించారు. ఇప్పటికే యువగళం పూర్తయిన సందర్భంగా యువగళం నవశకం పేరుతో విజయనగరం జిల్లాలో నిర్వహించిన సభలో ఇరు పార్టీల నేతలు పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రానున్న కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా కూడా మరిన్ని ఉమ్మడి సభలు నిర్వహించాలని ఈ భేటీలో అంగీకారానికి వచ్చారు.

## బీసీలను దగా చేసిన జగన్‌రెడ్డి ప్రభుత్వం..

- 2500 మంది బీసీలపై తప్పుడు కేసులు పెట్టిన వైసిపి
- 75 మంది బీసీలను హతమార్చిన జగన్ రెడ్డి
- 30 బీసీ సంక్షేమ పథకాలు తొలగించిన ప్రభుత్వం
- అన్న ఎన్టీఆర్‌తో బీసీలకు గుర్తింపు
- బీసీలను మోసం చేసిన జగన్‌రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి
- మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు

వినుకొండ: జగన్ అసమర్ధ పాలనలో రాష్ట్రంలో బీసీలు తీవ్రంగా నష్టపోయారని, బీసీలను దగా చేసిన జగన్‌రెడ్డి ప్రభుత్వానికి బీసీలు ఐక్యంగా బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కోరారు. వినుకొండ మండల స్థాయి టిడిపి జయహో బిసి సభ స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద బీసీ సంఘం నాయకులు న్యాయవాది సైదారావు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, జీవి ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా 75 మంది బీసీలను పొట్టన పెట్టుకున్న కిరాతక వైసిపి ప్రభుత్వం అని ఆవేదన వ్యక్తం చేశారు. 2500 మంది బీసీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టించిన దుర్మార్గుడు సైకో జగన్ రెడ్డి అని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు బీసీలను ఆదుకుంటానని ఎన్నో వాగ్దానాలు చేసి గద్దెనెక్కాక 56 బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకుండ వైసిపి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లకు కుర్చీలు కూడా లేకుండా బీసీలను అత్యంత అవమానపరిచిన ఏకైక ప్రభుత్వం వైసీపీ అని అన్నారు. బీసీలకు పెద్దపీట వేసి గుర్తింపు వచ్చింది అన్న ఎన్టీ రామారావు అని, బీసీ అంటే టిడిపి, టిడిపి అంటే బీసీల పార్టీ అని వెలుగెత్తి చాటారన్నారు. అటువంటి బీసీలపై సైకో జగన్‌రెడ్డి కక్ష కట్టి బీసీ నాయకులు నేతలపై దాడులు, అక్రమ కేసులు పెట్టించడమే కాక అనేక మందిని హత్యలు చేయించి పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్న ఎన్టీ రామారావు నాడు బీసీలకు 24శాతం రిజర్వేషన్ కల్పిస్తే చంద్రబాబు నాయుడు పాలనలో మరో 10% కలిపి 34శాతం బీసీలకు రిజర్వేషన్ ఇచ్చిన ఘనత టీడీపీదని అన్నారు. అటువంటి బీసీ రిజర్వేషన్లు జగన్ రెడ్డి వచ్చాక 10 శాతం తగ్గించి ద్రోహం చేశారన్నారు. రిజర్వేషన్ తగ్గింపుతో రాష్ట్రవ్యాప్తంగా 16 వేల పదవులకు బీసీలు దూరమయ్యారని వివరించారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ఆదరణ పథకం ద్వారా బీసీలకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరిందన్నారు. వైసిపి ప్రభుత్వం 75 వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి బీసీలకు తీరని అన్యాయం చేసిందని ఆగ్రహించారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 30 బీసీ సంక్షేమ పథకాలను వైసిపి ప్రభుత్వం రద్దుచేసి అన్యాయం చేసింది అన్నారు. బీసీలపై కక్ష కట్టిన జగన్ రెడ్డి ప్రభుత్వం పనులు చేసిన బీసీలకు బిల్లులు నిలిపివేయటమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది బీసీ భూములను దౌర్జన్యంగా ఆక్రమించిన పరిస్థితి ఉందన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి, ఈ రాష్ట్రాన్ని సైకో నుండి కాపాడుకునేందుకు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ముందుకు రావడం జరిగింది అన్నారు. రాష్ట్రంలో జే బ్రాండ్లతో వేలకోట్లు దోచుకున్న జగన్ రెడ్డి 32 వందల మంది ప్రాణాలను బలి తీసుకోవటమే కాక 35 లక్షల మంది అనారోగ్యానికి కారకుడయ్యాడని విమర్శించారు. పల్నాడు ప్రాంతంలో ఎంతోమంది బీసీ నాయకులపై దాడులు చేయించడమే కాకుండా మాచర్ల నియోజకవర్గంలో బిసి నాయకుడిని అతికిరాతంగా వైసిపి హత్య చేసిన సంఘటన అందరికీ తెలిసిందే అన్నారు. వినుకొండలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అనేకమంది బీసీలపై దాడులు చేయించడం అక్రమ కేసులు బనాయించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే దుర్మార్గానికి దాసి సుబ్బారావు అనే వ్యక్తికి బిల్లులు నిలిపివేయడంతో మానసికంగా కృంగిపోయి అప్పుల పాలై మరణించడం జరిగిందని, రానున్నది జనసేన టిడిపి సంయుక్త ప్రభుత్వం అని, బీసీలకు పెద్దపీట వేస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి అనేక సంక్షేమ పథకాలతో ప్రజలను ఆదుకోవడం జరుగుతుంది అన్నారు. బీసీలను కాపాడుకునేందుకు టిడిపి ప్రభుత్వంలో బీసీ రక్షణ చట్టం రాబోతుందని వివరించారు. రానున్న ఎన్నికల్లో బీసీలంతా ఐక్యంగా టిడిపి వైపే రానున్నారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ సంఘం సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు,రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి పొట్లూరి సైదారావు, రాష్ట్ర రజక సాధికార కన్వీనర్ గుర్రం రామకృష్ణ, రాష్ట్ర బట్రాజు సాధికార కన్వీనర్ హనుమంతు రాజు, రాష్ట్ర టిడిపి బీసీ సెల్ కార్యదర్శి మద్దిరాల గంగాధర్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి బిసి భీమవరపు సుబ్బారావు, నియోజకవర్గ జనసేన పార్టీ కన్వీనర్ కొణిజేటి నాగ శ్రీను రాయల్,రాష్ట్ర టిడిపి సాధికార కన్వీనర్ బట్రాజ్ సంఘం పి ప్రసన్న ఆంజనేయులు, నియోజకవర్గ టిడిపి పరిశీలకులు మానుకొండ శివప్రసాదరావు,బీసీ సెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాష్ట్రానికి దమ్మాలపాటి మల్లికార్జున, నియోజకవర్గ బీసీ కమిటీ అధ్యక్షులు లాయర్ సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు డోలీ కష్టాలు తీరేదెన్నడు?

### హైకోర్టు ఆగ్రహించినా వైకాపా ప్రభుత్వం దున్నపోతుపై వర్షం కురిసినట్లు వ్యవహరిస్తోంది: ఎం. ధారు నాయక్

అమరావతి: జగన్‌రెడ్డి ప్రభుత్వంలో గిరిజనులకు డోలీల కష్టాలు తీవ్రమయ్యాయని టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధారు నాయక్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో "ఐదేళ్ళ అధికారం పూర్తి కావస్తున్నా జగన్‌రెడ్డి ఏజెన్సీ గిరిజన గ్రామాలలో ఒక రోడ్డు వేయలేదు. నేటికి గిరిజనులు అనా రోగ్యం పాలైతే రోగులను డోలీల్లో మోసు కెళ్లాల్సిన పరిస్థితి. రోడ్లు లేక, వైద్యం అందకా గిరిజనులు మృత్యువాత పడుతున్నారు. జగన్‌రెడ్డి నిర్లక్ష్య దోరణితో నేడు ఏజెన్సీ గిరిజన గ్రామాల్లో ఆదిమకాలం నాటి పరిస్థితులు దర్శనమిస్తున్నాయి. తెలుగుదేశం ప్రభుత్వం గిరిపుత్రులనే హెల్త్ అసిస్టెంట్లను నియమిస్తే వారినీ తొలగించారు. గిరిజన గూడేల్లో హెల్త్ చెకప్‌లు చేసే కార్యక్రమాన్ని కూడా జగన్ రెడ్డి నిలుపుదల చేశారు. గిరిజన హాస్టళ్లలో గత ఏడాది నుంచి నేటి వరకు రాష్ట్రంలో దాదాపు 40మంది గిరిజన విద్యార్థులు అనారోగ్యాల బారిన పడి మృత్యువాత పడ్డారు. ఇటీవల విజయ నగరం జిల్లా శృంగవరపుకోట మండలం, గిరిశిఖర గ్రామం, చిట్టంపాడుకు చెందిన ఆరేళ్ల



బాలిక అనారోగ్యంతో విశాఖ కేజీహెచ్‌కు డోలీపై తీసుకొస్తే.. ఆ పాపా చికిత్స పొందుతూ మరణించింది.మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్లడానికి కూడా ఆసుపత్రి సూపరింటెండెంట్ అంబులెన్సు ను కూడా ఏర్పాటు చేయలేదు. ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో రోజుకొకటి చోటుచేసుకుం టోంది. ఈ ఐదేళ్లలో ఎంతమంది గిరిజనులు మృత్యువాత పడ్డారో దీన్ని బట్టి అర్ధం చేసుకోవచ్చు. ఒక్క ఫోన్ కొడితే అంబులెన్సు కుయ్, కుయ్ అంటూ పరిగెత్తుకుంటూ వస్తుందని గొప్పలు చెప్పే జగన్‌రెడ్డి దీనికి ఏం సమాధానం చెబుతారు? గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో, గురుకులాల్లో పోషకాహార లోపంతో వందలాది మంది గిరిజన విద్యార్థులు రక్తహీనత కారణంగా వచ్చే వివిధ వ్యాధులతో తనువు చాలిస్తున్నారు. విద్యార్థులు మరణిస్తున్నా జగన్‌రెడ్డికి చీమకుట్టినట్టు కూడా లేదు. గత ప్రభుత్వంలో గిరిగోరుముద్ద, ఫుడ్‌బాస్కెట్ లాంటి పథకాల ద్వారా గిరిజన పిల్లలకు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తే.. జగన్‌రెడ్డి వాటిని రద్దు చేసి తీరని ద్రోహం చేశారు. బాధ్యతతో స్పందించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి గిరిజనులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. హైకోర్టు హెచ్చరిస్తున్నా పట్టించు కోవడం లేదు. రాష్ట్రంలో గిరిజనుల దయనీయమైన ఆరోగ్య స్థితిగతులపై ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖా అధికారులపై, పార్వతీపురం, మన్యం, విశాఖ, విజయనగరం జిల్లాల డీఎంహెచ్‌ఓలపై, విశాఖ కేజీహెచ్ సూపరింటెండెంట్‌పై, గిరిజన సంక్షేమశాఖ డైరెక్టర్‌లపై సెంట్రల్ ఎస్టీ కమీషన్‌కు పిర్యాదు చేస్తాం. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం" అని పేర్కొన్నారు.

## టీడీపీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా కావ్య కృష్ణారెడ్డి



అమరావతి: తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇంఛార్జ్‌గా కావ్య కృష్ణారెడ్డిని నియమించారు. పార్టీ జాతీయ అధ్య క్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం నెల్లూరు పార్లమెంట్‌లోని కావలి నియోజక వర్గానికి దగుమాటి వెంకట కృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి)ని ఇన్‌చార్జ్‌గా నియమించామని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు తెలిపారు. ఈమేరకు ఆదివారం నాడు పత్రికా ప్రకటన విడుదల చేశారు. కాగా కావలి నగర పార్టీ అధ్యక్షుడిగా గుత్తికొండ కిశోర్‌బాబును నియమించినట్లు తెలిపారు.

# మామ కోసం ప్రజా సేవ: పులివర్తి త్రిష్య

### చిన్నపిల్లల మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన





చంద్రగిరి చైతన్యరథం: పాకాల మండలం, దామలచెరువులో చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని కోడలు, పులివర్తి వినీల్ సతీమణి డాక్టర్ పులివర్తి త్రిష్య రెడ్డి ఆధ్వర్యంలో చిన్నపిల్లల మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ.. మామ కోసం ఈ ప్రజా సేవ చేయాలన్న సంకల్పంతోనే మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారన్నారు. సుమారు 500 మంది పిల్లలకు డాక్టర్ పులివర్తి త్రిష్య రెడ్డి వైద్య బృందం వైద్య సేవలు అందించారన్నారు. ఉచితంగా నాణ్యమైన మందులు పంపిణీ చేశామన్నారు. దామలచెరువులో మంచినీళ్ళు, డ్రైనేజ్ సమస్యలు అధికంగా గుర్తించామన్నారు. అందుకే వైద్య శిబిరాన్ని దామలచెరువు నుంచి ప్రారంభించడం జరిగిందన్నారు.

ప్రజల ఆరోగ్యం కోసం శాశ్వత పరిష్కారం వైపు దృష్టి పెట్టాలన్నదే పులివర్తి నాని, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన అని అన్నారు. టైమ్ పాస్ కు క్యాంపులు ఏర్పాటు చేసి, తాయిలాలు ఇచ్చి ఓట్లు అడిగే సిద్ధాంతం తెలుగుదేశం పార్టీది కాదన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో హాస్పిటల్ నిర్మాణం కోసం ఇక్కడ శిలాఫలకం వేశారని గుర్తు చేశారు. 45 వేల మంది జనాభా ఉన్న పాకాల మండలంలో పూర్తి స్థాయి వసతులతో హాస్పిటల్ లేదన్నారు. ఉన్న పి.హెచ్.సి లో వైద్యులు, మందులు అందుబాటులో లేవని ఆరోపించారు. విద్య, ఉద్యోగం, వైద్యం ఈ మూడు అంశాలు పులివర్తి నాని ముందున్న లక్ష్యమన్నారు. పిల్లలకు ఏ చిన్న ఆరోగ్య సమస్య తలెత్తినా పీలేరు, చిత్తూరు, తిరుపతి వైపు పరుగులు తీయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వైద్య సేవా కార్యక్రమాలు ఇకపై తరచూ ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. సేవా కార్యక్రమాన్ని కూడా అడ్డుకోవడానికి ప్రయత్నించారని అయిన స్వచ్ఛందంగా జనం తరలివచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి చేయి చేయి కలిపిన ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ ఎంపీటీసీ



కడప చైతన్యరథం: దువ్వూరు మండలం బుక్కాయిపల్లె ఎంపీటీసీ చెన్నక్క సిద్దారెడ్డి , రఘు రాముడు తన అనుచరలతో కలిసి ఆదివారం బుక్కాయిపల్లెలో తిరుమల తిరుపతి మాజీ చైర్మన్ మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ పుట్ట సుధాకర్ యాదవ్ సమక్షంలో వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ నన్ను, పార్టీ నీ నమ్మి పార్టీలో చేరిన వారికి తగిన స్థానం కల్పిస్తానని అండగా ఉంటానని అందరితో కలసి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మినీ మేనిఫెస్టోను ఇంటింటికి వెళ్లి మేనిఫెస్టోలోని పథకాలను వివరించి రాబోవు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ దువ్వూరు మండల అధ్యక్షుడు బోరెడ్డి వెంకటరమణారెడ్డి జనసేన పార్టీ మైదుకూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ మలహొత్ర, బూట్ల సుబ్బారెడ్డి, సాగర్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలోకి వలసలు



శ్రీకాళహస్తి చైతన్యరథం: వైసీపీ నాయకులు, కార్యకర్తలు రివర్స్ గేర్ వేస్తున్నారని శ్రీకాళహస్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఏర్పేడు మండలానికి చెందిన నచ్చనేరి, మర్రిమంద గ్రామాలకు చెందిన వైసిపి కార్యకర్తలకు బొజ్జల పార్టీ పసుపు కండువాలు కప్పి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రివర్స్ టెండర్ల పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ప్రస్తుతం ఎన్నికల సమయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు రివర్స్ గేర్ లో ఉన్నారని వ్యాఖ్యానించారు. ఆ పార్టీలోని నాయకులు, కార్యకర్తలు టిడిపిలోకి క్యూ కడుతున్నారని, త్వరలో వైసిపి ఖాళీ అవుతుందని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధి తప్ప ఐదేళ్ల కాలంలో అభివృద్ధి జరగలేదన్నారు. తిరిగి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని, యువతకు ఉపాధి లభిస్తుందని చెప్పారు

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పొన్నారావు, ధనంజయ నాయుడు, గురవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జయభేరి మోగించిన చంద్రన్న కార్మిక చైతన్య బస్సుయాత్ర: టిఎన్‌టీయుసి



కుప్పం చైతన్యరథం: చంద్రన్న కార్మిక చైతన్య బస్సు యాత్ర జయభేరి మ్రోగించిందని టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబూరు సిందూజ అన్నారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు చేతుల మీదుగా జనవరి 6వ తేదీన టెక్కలిలో ప్రారంభమైన టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు ఆధ్వర్యంలో చంద్రన్న కార్మిక చైతన్య బస్సుయాత్ర కుప్పం వరకు 23 పార్లమెంట్లు, 102 నియోజకవర్గాలు, 3347 కిలోమీటర్లు సాగి ఫిబ్రవరి 4వ తేదీన కుప్పం నందు దిగ్విజయంగా ముగిసిందన్నారు. అనంతరం, రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రామరాజు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రంలోని కార్మికులందరూ కడుపునిండా అన్నం తినే వాళ్ళని, ప్రస్తుత అరాచక వైసీపీ పాలనలో అన్న క్యాంటీన్లను మూసివేసి కార్మికులను రోడ్డున పడేసారని తీవ్రస్థాయిలో విమర్శించారు.

ముద్దులు పెట్టి గుద్దులు గుద్దే నాయకుడు మాకొద్దని కార్మికులకు పట్టెడన్నంపెట్టే నాయకుడు కావాలని, అది చంద్రబాబువల్లే సాధ్యమవుతుందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం రాగానే కార్మిక సంక్షేమ పథకాలన్నీ తిరిగి ప్రారంభింపచేస్తామని అన్నారు. అనంతరం, కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ మునిరత్నం మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో రాష్ట్ర మంతటా ఎన్నో పరిశ్రమలు తీసుకువచ్చి కార్మికులకు చేతినిండా పని కల్పించారన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే 33 ఎకరాలలో కుప్పం పట్టణంలో ఆటోనగర్ ను నిర్మాణం చేపడతామని అందుకు స్థల పరిశీలన కూడా జరిగిందని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వంలో చేసిన ప్రపోజల్ నేడు అటకెక్కిందని విమర్శించారు.

# గెలుపు కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలి

- **వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు**
- **పరిటాల శ్రీరామ్‌ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం**
- **ప్రతి కార్యకర్తకి పార్టీ అండగా ఉంటుంది: పరిటాల శ్రీరామ్**



ధర్మవరం చైతన్యరథం: ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో వైసిపిని కార్యకర్తలు దాదాపు 100 కుటుంబాలకు పరిటాల శ్రీరామ్ తెలుగుదేశంపార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు మాట్లాడుతూ వైసీపీకి గత ఐదేళ్లుగా అవిశ్రాంతంగా కష్టపడి పని చేశామని, 2019 ఎన్నికల్లో పార్టీ గెలుపుకు ఎంతో కష్టపడి కృషి చేశామని అయినా వైసీపీలో సరైన గుర్తింపు, గౌరవం కల్పించడం లేదని అందువల్లే టీడీపీలో చేరాలని నిర్ణయించు కున్నామని, ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే మన రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం ఎంతో అవసరమని, తెలుగుదేశం పార్టీ విజయ దంక మోగించడం ఖాయమని అన్నారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించి ప్రతి ఒకరికి గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వాన్ని బలపరిచే విధంగా ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్దామని అందుకోసం మనమంతా సమిష్టిగా పనిచేసి తెలుగుదేశం పార్టీని గెలిపించుకొని చంద్రబాబుని ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేద్దామని శ్రీరామ్ అన్నారు.



## మదనపల్లెలో జయహో బీసీ

మదనపల్లి నియోజకవర్గ కార్యాలయంలో రూరల్ మండలం, మదనపల్లె పట్టణ జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లె మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొమ్మలపాటి రమేష్, యువ నాయకులు దొమ్మలపాటి యశశ్వి రాజ్, జనసేన నాయకులు రామాంజనేయులు, దారం హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## పులివెందులలో టీడీపీ-జనసేన ఇన్‌ఛార్జ్‌ల భేటి

పులివెందుల చైతన్యరథం: పులివెందుల నియోజకవర్గంలో టీడీపీ-జనసేన ఇన్‌ఛార్జ్ నేతలు ఆదివారం భేటి అయ్యారు. టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవితో జనసేన అభ్యర్థి డా.హరిష్ భేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం జనసేన మండలం నాయకులు బూత్ కన్వీనర్స్ వార్డు స్థాయి సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటూరికి బ్రహ్మరథం పట్టిన కందుకూరు



- మా ఓటు పసుపు జెండాకే అంటున్న పట్టణ వాసులు

కందుకూరు (చైతన్యరథం): 21 వ వార్డులోని కాళిదాసు వారి వీధి ప్రాంతంలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని టీడీపీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు నిర్వహించారు. ప్రతి వార్డులో, ప్రతి ఇంట్లో ఇంటూరి నాగేశ్వరరావుకి జై కొడుతున్న జనం..ఎక్కడికెళ్ళినా ప్రజలు ఇంటూరికి బ్రహ్మరథం పడుతున్నారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు స్థానిక ఎమ్మెల్యే ఎన్నో మాయ మాటలు చెప్పారు. గెలిచాక మా మొహం చూడలేదు, ఉత్తమాటల ప్రభుత్వం మాకొద్దు, ఈసారి మా ఓటు పసుపు జెండాకే కందుకూరు పట్టణ వాసులు అంటున్నారు. వివిధ వర్గాల ప్రజలు ఐఎన్ఆర్‌ను సాదరంగా ఇంటికి ఆహ్వానిస్తూ తమ కష్టసుఖాలు చెప్పుకున్నారు. అందరి సమస్యలు ఓపిగ్గా వింటూ, రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో ఆదుకుంటానని నాగేశ్వరరావు భరోసా ఇస్తుండడంతో ప్రజల్లో పెద్ద ఎత్తున సానుకూలత వ్యక్తమవు తోంది. ముఖ్యంగా చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు బాగున్నా యంటూ మహిళలే ఎదురొచ్చి మరీ సంతోషంగా చెబుతున్నారు. అదే సమయంలో వైసీపీ ప్రభుత్వంలో అకారణంగా తొలగిస్తున్న పింఛన్లు, పెరిగిన ధరలు, కరెంటు చార్జీలు, అధికార పార్టీ నేతల అక్రమాలు, రాష్ట్రంలో నిలిచిపోయిన అభివృద్ధి... తదితర అంశాలను మహిళలు ప్రస్తావిస్తూ, మరోసారి మోసపోయేది లేదని, ఈసారి చంద్రబాబు వస్తేనే బాగుంటుందన్న అభిప్రాయాలను నాగేశ్వరరావుతో పంచుకున్నారు. కేవలం మాటలు చెప్పే అలవాటు నాకు లేదు, ప్రజలు మెచ్చేలా అభివృద్ధి చేసి చూపిస్తాను, ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వండి, మీ బిడ్డగా ఆశీర్వదించి గెలిపించండి అంటూ నాగేశ్వరరావు చెబుతుంటే.... ఈసారి మార్పు ఉందిలే, జగన్ తప్పకుండా ఇంటికి పోతాడు, వచ్చేది తెలుగుదేశమే, అందులో ఎలాంటి అనుమానం లేదు, ఈసారి మా ఓటు మీకే అని పట్టణవాసులు స్పష్టంగా చెప్పారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షుడు పాకాల మల్లికార్జున, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, వార్డు నాయకులు దాసరి సుబ్బరాయుడు, చల్లా మురళీకృష్ణ, అత్తంటి శివకృష్ణ, మచ్చ మనోహర్, పిరతల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## బండారు ఆధ్వర్యంలో
# టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు



- వైసీసీ నుండి టీడీపీలో చేరిన పేర్చేర్ల పుల్లంరాజు వర్మ, అనుచరులు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సత్యానందరావు

కొత్తపేట (చైతన్యరథం): ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామనికి చెందిన ప్రముఖ నాయకులు పేర్చేర్ల నరసింహరాజు మనవడు పేర్చేర్ల పుల్లంరాజు వర్మ వైసీపీకి రాజీనామా చేసి తన అనుచరులు 400 మందితో కలసి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ గంటి హరీష్ మాధూర్, ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు(బుచ్చిబాబు), రాష్ట్ర తెలుగురైతు ప్రధానకార్యదర్శి ఆకుల రామకృష్ణ, అమలాపురం పార్లమెంట్ తెలుగుయువత అధ్యక్షుడు చిలువూరి సతీష్ రాజు, మండలపార్టీ అధ్యక్షుడు ముదునూరి వెంకట్రాజు, ర్యాలి గ్రామపార్టీ అధ్యక్షుడు మెర్ల నాగేశ్వరరావు, క్లస్టర్ ఇంఛార్జీలు కరుటూరు నరసింహారావు, మూళ్ళపూడి భాస్కరరావు, గుత్తుల పట్టాభిరామారావు, కంఠంశెట్టి శ్రీనివాసరావు, యల్లమిల్లి జగన్మోహనరావు, బండారు వెంకట సత్తిబాబు, కేతా శ్రీనివాస్, రెడ్డి రామకృష్ణ, ధరణాల రామకృష్ణ, తోటకూర సుబ్బరాజు, ఐక్యంపూడి వెంకట స్వామి, వెలగల శ్రీనివాసరెడ్డి, బండారు శ్రీసంజీవ్, పెండెం వెంకన్న, పాలంగి రవిచంద్ర, మల్లిడి చిట్టిరెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో సత్యానందరావు మాట్లాడుతూ పుల్లంరాజు వర్మ ఆయన అనుచరులు పార్టీలో చేరడం శుభపరిణామని, అలాగే వర్మ తాత నరసింహరాజుతో తనకున్న అనుబంధాన్ని సత్యానందరావు గుర్తు చేసుకున్నారు.

చంద్రబాబు పరిపాలనా దక్షతపైన, నాపై నమ్మకంతో పార్టీలో చేరిన వారికి తగు ప్రాముఖ్యత కల్పిస్తామని అలాగే జగన్ పాలనతో రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు కలిగిన నష్టాన్ని ప్రజలకు వివరించాలని కోరారు. తెలుగుదేశం, జనసేన పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే విధంగా అందరూ కృషి చేయాలని సత్యానందరావు కోరారు.

**ముమ్మిడివరం టీడీపీ ఇంచార్జీ బుచ్చిబాబు మాట్లాడుతూ** చంద్రబాబు నాయుడు ఈకార్యక్రమం చెయ్యమని ఆదేశించినా ఆయా కార్యక్రమాలను తూచా తప్పకుండా సమర్ధవంతంగా చేసిన సత్యానందరావు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలుస్తారని అన్నారు.

**అమలాపురం పార్లమెంట్ ఇంచార్జీ హరీష్ మదూర్ మాట్లాడుతూ..** కోనసీమ ప్రాంతానికి స్వర్గీయ జి.యం.సి. బలయోగి ఎంతో కృషి చేశారని ఆయన కలగన్న మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలను పూర్తచేసే బాధ్యత నేను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఆత్రేయపురం మండలం వసంతవాడ నుండి టీడీపీ లోకి చేరారు

రావులపాలెం మండలం దేవరపల్లి నుండి టీడీపీలోకి చేరారు

ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ 4 మండలాల నుండి ముఖ్య టీడీపీ నాయకులు మరియు ర్యాలి గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువత, టీడీపీ అభిమానులు పాల్గొన్నారు.

# టీడీపీలోకి నెల్లూరు వైసీపీ కీలక నేతలు

నెల్లూరు రూరల్ (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని 17వ డివిజన్, వడ్డిపాలెంకు చెందిన యువత, మహిళలు నేడు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తడ నుంచి ఇచ్ఛాపురం దాక ఒకేమాట ఒకే బాట. తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కూటమి అధికారంలోకి రావాలి. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.

రాష్ట్రంలో అతిత్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ప్రజల ఆశీస్సులు, దేవుడి దయతో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జరగాలంటే మన బిడ్డలకు ఉద్యోగాలు రావాలన్నా, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావలసిన అవశ్యకత ఎంతో ఉందని కోటంరెడ్డి తెలిపారు.

ఈ కష్టకాలంలో ముందుకు వచ్చి, తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేస్తామని చెప్పిన మీ అందరికి పేరుపేరునా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జీ సాబీర్ ఖాన్, టీడీపీ నాయకులు ఊటుకూరు దత్తాత్రేయ,



పంత్రంగి అజయ్, గుంజి శ్రీనివాసులు, ఉయ్యాల రవీంద్ర, ఉప్పాల వెంకటేశ్వర్లు, బట్టా గిరిధర్, వల్లెపు బాబు, వల్లం విజయ్, నాగరాజు, రాపూరు శివప్రసాద్, ప్రసాద్, గుంజి శ్రీకాంత్, చిన్నమస్తానయ్య, ఉయ్యాల మహేష్, నరసింహ, చక్రధర్, సుమన్, వెంకట రమణ, డి. ప్రశాంతి, నెల్లూరు అనూష, రాము, వెంకటేష్, శీనయ్య, ఏడుకొండలు, వాకాటి హరి బాబు, రవీంద్ర, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## గురజాల టీడీపీలోకి వైసీపీ కార్యకర్తల చేరికలు
### - పార్టీలోకి ఆహ్వానించిన యరపతినేని

గురజాల (చైతన్యరథం): అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని.. మాజీ శాసనసభ్యులు, గురజాల నియోజకవర్గ ఇంచార్జీ యరపతినేని శ్రీనివాసరావు సమక్షంలో పిడుగురాళ్ల పట్టణం, లెనిన్ నగర్ 32వ వార్డుకు చెందిన ఎస్సీ, ముస్లిం మైనారిటీ సామాజిక వర్గాలకు చెందిన 20 కుటుంబాల వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు టీడీపీలోకి చేరారు. అధికారపార్టీ పై తీవ్ర అసంతృప్తితో, తెలుగుదేశం పార్టీ విధానాలు నచ్చి, అభివృద్ధి, సంక్షేమం యరపతినేనితోనే, తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యరపతినేని శ్రీనివాసరావు అందరికీ టీడీపీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బత్తుల శ్రీనివాసరావు, కొమెర శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తురకా వీరాస్వామి, పల్నాడు జిల్లా వడ్డెర సాధికార సమితి అధ్యక్షులు వేముల ఆంజనేయులు, పిడుగురాళ్ల పట్టణ ప్రధాన కార్యదర్శి కుంచపు గంగరాజు, పిడుగురాళ్ల పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వల్లెపు రామకృష్ణ, గురజాల నియోజకవర్గం వడ్డెర సాధికార సమితి అధ్యక్షులు దేవళ్ళ రాంబాబు, పిడుగురాళ్ల పట్టణ వడ్డెర సాదికార సమితి అధ్యక్షులు కుంచపు శ్రీనివాసరావు, 292 బూత్ కన్వీనర్ తమ్మిశెట్టి శివాంజనేయులు, 31వ వార్డు తెలుగు యువత అధ్యక్షులు కొమర జయకృష్ణ, 291 బూత్ కన్వీనర్ ఉప్పుతల మాణిక్యరావు, ఓర్చు శ్రీనివాసరావు,

దేవల్ల హనుమంతరావు, గురజాల నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలక చిన్న, పిడుగురాళ్ల పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి, 294 బూతు కన్వీనర్ పఠాన్ కాసిం, షేక్ బాషా, దూదేకుల బాష, 295 బూత్ కన్వీనర్ బండారు గంగరాజు, 290 బూత్ కన్వీనర్ గన్నిపోగు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# నెలవల ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం

సూళ్లూరుపేట (చైతన్యరథం): నియోజకవర్గం సూళ్లూరుపేట పట్టణం మన్నారు పోలూరు న్యూ కాలనీ నందు జరిగిన బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మహిళల కోసం, రాష్ట్ర ప్రజల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టబోతున్న ఆరు గ్యారెంటీ పథకాలను ప్రవేశ పెట్టారని .. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పథకాలను ఎలా అమలు చేస్తారో ఆయన



ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ఆయన తెలిపారు.

## అస్తవ్యస్తంగా ఉన్న రహదారుల

# నిర్మాణం వెంటనే చేపట్టాలి



- నియోజకవర్గ ఇంచార్జి వరుపుల సత్యప్రభ పాదయాత్ర
- అధికారులు స్పష్టమైన హామీ కోసం రోడ్డుపై బైఠాయింపు

ప్రత్తిపాడు (చైతన్యరథం): నియోజకవర్గంలో అస్తవ్యస్తంగా ఉన్న రహదారుల నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ నియోజకవర్గ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా పాదయాత్ర చేపట్టారు....ఏలేశ్వరం మండలం తూర్పు లక్ష్మి పురం రోడ్డు నుండి రమణయ్య పేట వరకు చేపట్టిన ఈ పాదయాత్ర లో పెద్ద సంఖ్య లో టీడీపీ శ్రేణులు, జనసైనికులు పాల్గొన్నారు...రమణయ్య పేట వరకు నాలుగు కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టిన అనంతరం, రమణయ్య పేట లో ప్రధాన రహదారికి అడ్డంగా గోడ నిర్మాణం చేపట్టారు.. రోడ్డుకి అడ్డుగా గోడ నిర్మించడంతో సుమారు మూడు కిలోమీటర్లు ట్రాఫిక్ నిలిచిపోయింది.. అధికారులు వచ్చి సమాధానం చెప్పే వరకు రోడ్డు నిర్మాణం పై స్పష్టమైన హామీ ఇచ్చే వరకు కదిలే పరిస్థితి లేదు అని సత్య ప్రభ ప్రకటించారు....దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొన్నారు.

ట్రాఫిక్ కి తీవ్ర అంతరాయం పోలీసులు ఏర్పడింది అని కోరడం,,, ఆటోలలో బస్సులలో ప్రయాణికులు ఎండ వేడిమికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని చెప్పడం, కొందరు మహిళలు చిన్న పిల్లలతో ఇబ్బంది పడుతున్నాము అని చెప్పడంతో సత్య ప్రభ తన నిరసనను విరమించారు.. ఈ సందర్భంగా సత్య ప్రభ మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేసారు... ఈ ప్రభుత్వం రోడ్డు నిర్మించక పోతే టీడీపీ,జనసేన ల ఆధ్వర్యంలో ప్రభు త్వం ఏర్పడిన వెంటనే రోడ్డు నిర్మాణం చేపడతాం అన్నారు. కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, మరియు టీడీపీ శ్రేణులు,జనసైనికులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

## గిద్దలూరు అభివృద్ధికి మద్దతివ్వండి : ముత్తుముల

గిద్దలూరు (చైతన్యరథం): హైదరాబాద్ జంట నగరాల్లోని గిద్దలూరు నియోజకవర్గ వాసులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో టీడీపీ జనసేనల ఉమ్మడి అభ్యర్థి అయిన తనకు మద్దతు తెలియచేసి, ప్రతీ ఒక్కరూ తనకు ఓటు వేయాలని, గతంలో తాను గిద్దలూరు నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశానని, రాబోయే ఎన్నికల్లో తనకు అండగా నిలిచి గిద్దలూరులో మరింత అభివృద్ధి జరిగేందుకు తోడ్పడాలని అభ్యర్థించారు. ఎన్నికల సమయంలో ప్రతీ ఒక్కరూ గిద్దలూరు నియోజకవర్గంలోని గ్రామాలలి కుటుంబ సభ్యులతో సహా



తనకు సైకిల్ గుర్తు పై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో దామెర్ల పవన్ కుమార్ యాదవ్, ప్రవీణ్ కుమార్ యాదవ్, మారుతోట మహేష్, తమ్మిశెట్టి రామారావు, గిద్దలూరు నియోజకవర్గ వాసులు పాల్గొన్నారు.

## మామిడాడలో వైసీపీ పూర్తిగా ఖాళీ : జ్యోతుల

- వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలోచేరిన ఐదుగురు పంచాయతీ వార్డు సభ్యులు
- జ్యోతుల నెహ్రూకు మామిడాడ జనసైనికుల సంఘీభావం

జగ్గంపేట (చైతన్యరథం): మండలం మామిడాడ గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ఖాళీ అయ్యే పరిస్థితి వచ్చిందని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి జ్యోతుల నెహ్రూ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. మొన్న దళితులు, నిన్న ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఆదివారం ఐదుగురు పంచాయతీ వార్డు సభ్యులు మామిడాడ గ్రామపంచాయతీ 4వ వార్డ్ సభ్యులు, మద్దాల దుర్గ బాబు ఆధ్వర్యంలో 6వ వార్డు సభ్యులు మళ్ళ శ్రీను, ఐదో వార్డు సభ్యులు వెనకటి గంగ 11వ వార్డు సభ్యులు సూరంపూడి సత్తిబాబు, పదో వార్డు మెంబర్ పొన్నగంటి వీరబాబు, వైసీపీ నాయకులు కర్రీ కృష్ణ, సూరిశెట్టి నానాజీ, కర్రీ చిన్న లోవరాజు, బుద్ద అప్పారావు తదితర 100 కుటుంబాలు వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారని ఆయన తెలిపారు. వారిని నెహ్రూ పార్టీ కండువాలతో ఆహ్వానించారు. అనంతరం జనసైని కులు ఆధ్వర్యంలో నెహ్రూను ఘనంగా సత్కరించి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా నెహ్రూ రోజురోజుకి మామిడాడ గ్రామంలో వైసీపీ ఖాళీ అవుతుందని దళితులు, పంచాయతీ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ఇలా ప్రతిరోజు టీడీపీలో చేరికలు పెరిగి నాకు మరింత బలం చేపడుతుందని ఆయన అన్నారు. నేను రాజకీయాల్లోకి వచ్చినప్పుడు మొట్టమొదటి ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు ఏ విధమైన ఆప్యాయత అనురాగాలు చూపించారు. అదేవిధంగా ఈరోజు మరింత ఆదరణ లభిస్తుందన న్నారు. ఏలేరు కుడి కాలువ కు గత ప్రభుత్వ కార్యాచరణ ప్రారంభిస్తే ఎన్నికలు వచ్చి ఆగిపోవడం జరిగిందని తర్వాత వచ్చిన ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. గుమ్మల దొడ్డి సభలో సీఎం జగన్ రెడ్డి నిధులు కేటాయించవ ని ప్రకటించడం జరిగిందని ఆ నిధులు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, రేఖ బుల్లి రాజు, వేగి రామకృష్ణ, సుంకవిల్లిరాజు, దా పర్తి సీతారామయ్య, మురళి రాజు, పాఠం శెట్టి బాబ్జి, జ్యోతుల సత్య మూర్తి, జ్యోతుల ఈశ్వరరావు, పెంటకోట సత్యనారాయణ, బొడ్డేటి సుమన్, అల్లి రామరాజు, దేసేటి శ్రీను, దాడివెంకటేశ్వరరావు, సుందరపు నాగు, అధిక సంఖ్యలో టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు.



# నసీర్ ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమం

- వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు హాజరు

గుంటూరు తూర్పు (చైతన్యరథం): నియోజకవర్గం నెహ్రూ నగర్, శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్ నందు టిడిపి జాతీయ అధికార ప్రతినిధి , గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి మోహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమంలో భాగంగా గౌడ, వీవర్స్, ముదిరాజ్, కృష్ణ బలిజ సామాజిక వర్గాల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, తాత జయప్రకాష్ నారాయణ పాల్గొన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి మోహమ్మద్ నసీర్ మాట్లాడుతూ..తెలుగుదేశం పార్టీకి వెన్నుముక బీసీలని.. ఆనాడు అన్న నందమూరి తారక రామారావు బీసీలకు ఎన్నో ఉన్నత స్థానాలు కలిపించారని అన్నారు. రాజ్యాధికారం బీసీల హక్కు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుడు 24 శాతం ఉన్నటువంటి రిజర్వేషన్లు చంద్రబాబు గారు 34 శాతానికి పెంచారని అన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక బీసీలకు వెన్నుపోటు పొడుస్తూ రిజర్వేషన్ ని మరలా 24 శాతానికి కుదించి క్షేత్రస్థాయిలో రాజకీయాలలో బీసీలకు ప్రాముఖ్యత తగ్గే విధంగా చేశాడని అన్నారు.

**మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ..**

అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించింది బిసిల కోసమేనని అన్నారు.. అప్పుడు, ఇప్పుడు బిసిలు అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీనే కట్టుబడి ఉందన్నారు. బీసీలు అంటే బ్యాక్వర్డ్ క్లాసెస్ కాదని బ్యాక్ బోన్ క్లాసెస్ అని అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నో మార్గాల ద్వారా బీసీల అభివృద్ధికై పాటుపడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. గత



చరిత్రలో చూసుకుంటే గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ కోటాల ద్వారా వివిధ పదవులు సైతం కట్టబెట్టి, బీసీలకు అత్యున్నత స్థానం కల్పించిన పార్టీ టీడీపీ అని అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం పేద బీసీల కోసం జీవనోపాధి కల్పించి వారి యొక్క జీవితాల్లో వెలుగులు నింపారన్నారు.

బీసీల రక్షణ కోసం నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకువస్తున్నారని చెప్పారు.

**టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాశ్ మాట్లాడుతూ..**

కల్లు గీత, మద్యం అమ్మకాలపైనే ఆధారపడిన గౌడ కార్మికుల్ని జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక నిలువునా దగా చేసాడు... రాష్ట్రంలోని మద్యం షాపులన్నీ హస్తగతం చేసుకుని దోపిడీకి తెరలేపాడు. ప్రజల ఆరోగ్యానికి హామీ కలిగించే మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తూ కల్లు అమ్మకాలపై ఆంక్షలు పెట్టి కల్లుగీత కార్మికుల పొట్ట కొట్టాడు.. ఎన్టీఆర్ మద్యపాన నిషేధం అమలుచేసే సమయంలో కూడా కల్లు అమ్మకాలకు అనుమతిచ్చాడు.. జగన్ రెడ్డి కరోనా సమయంలో మద్యం షాపులను తెరచి, కల్లు తీయడాన్ని నిషేధించడం ద్వారా కార్మికుల్ని దగా చేసాడు.. గీసే వానికే చెట్టు అనే పథకం టిడిపి ప్రవేశపెడితే... దోచుకునే వారిదే పాలసీ అనే విధంగా జగన్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తోంది...

**గుంటూరు జిల్లా బిసి విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ**

మన రాష్ట్రంలో బీసీల పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీనే.. నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించినప్పటి నుంచి బీసీల అభివృద్ధికై పాటుపడుతూ నేడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూడా బీసీల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక బీసీలు తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీ వర్గాల ఓట్లను కొల్లగొట్టిన వైసీపీ అధికారం చేపట్టాక వారికి నష్టం చేకూర్చిందన్నారు. జగన్ రెడ్డి బిసిలకు 56 కార్పొరేషన్లు పెట్టి వాటికి నిధులు, విధులు కేటాయించలేదు.. బీసీ కార్పొరేషన్ల డైరక్టర్లకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. ముఖ్యమంత్రి జగన్ బీసీలు బ్యాక్ బోన్ అంటూనే వారి వెన్నువిరిచే కార్యక్రమాలు అమలుచేస్తున్నారు. నాడు-నేడు ఎల్లప్పుడూ బీసీ సోదరులకు ప్రాధాన్యత ఇచ్చింది టీడీపీనే. చట్ట సభల్లో ఎక్కువ సీట్లు ఇచ్చింది తెలుగుదేశంపార్టీ.

బీసీలు అనుకుంటే ఎవరినైనా గద్దె దించి ఎవరినైనా గద్దెనెక్కించే సత్తా వారికి ఉందని, కాబట్టి ప్రతి ఒక్కరు కూడా రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీకి సంపూర్ణ మద్దతునిచ్చి చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేసుకుందా మని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వీవర్స్ సంఘం ప్రతినిధులు సూరేపల్లి ఈశ్వరరావు, మాన్యం వెంకటరమణ, గౌడ సంఘం ప్రతినిధులు గాలి సుబ్బారావు, రావుల మణి,టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత వారికీ, వారి సామజిక వర్గాల ప్రయోజనాలపై మాట్లాడారు.

